



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




# 'నో స్టాక్'.. కనిపించకూడదు

- తక్షణం డీజిల్, పెట్రోల్ సరఫరా పెరగాలి
- వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దు
- టెలీకాన్ఫరెన్స్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు
- సమస్య చక్కదిద్దేందుకు టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్




2






# టెక్‌మ్యాప్‌లో విశాఖ

- గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శ్రీకారం
- 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- గిగా వాట్ సామర్థ్యంతో ఏర్పాటు
- 28న తర్లువాడలో సీఎం చేతులమీదుగా శంకుస్థాపన
- గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి -టెక్ కంపెనీల ఆసక్తి

2

అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ఏపీలో సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభంకానుంది. సీఎం చంద్రబాబు 28న విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో, ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖ అవతరించనుంది. అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్ మ్యాప్‌లో విశాఖ నగరం శాశ్వతంగా చోటు సంపాదిస్తోంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన మెగా డేటా సెంటర్‌తో విశాఖ నగరం ప్రపంచవ్యాప్తంగా టెక్ నగరాల సరసన చేరనుంది. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా గిగావాట్ సామర్ధ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తుండటం తెలిసిందే. కూటమి ప్రజా ప్రభుత్వం పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలుతో గూగుల్ డేటా సెంటర్ సాకారమైంది. త్వరలోనే అందుబాటులోకి రానున్న సబ్ సీ కేబుల్ వ్యవస్థతో విశాఖ వివిధ దేశాలతో నేరుగా అనుసంధానం కానుంది. ఈ డేటా సెంటర్ ద్వారా భారీగా డేటా స్టోరేజితోపాటు ఏఐ క్లౌడ్ ఇన్ ఫ్రా అందుబాటులోకి రానుంది.

## ● బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నెల్లూరు జిల్లాలోని పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి ఆహ్వానిస్తున్న దృశ్యం. ఈనెల 27నుంచి మే 3వరకు జరిగే ఉత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈమేరకు సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఆలయ అర్చకులు సీఎంకు ఆశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. ఉత్సవాల ఏర్పాట్లను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు.

## ● సైబర్ సెక్యూరిటీపై మంత్రులకు శిక్షణ



5

ఏదైనా సమస్య తలెత్తినప్పుడు క్లిష్ట పరిస్థితుల్లో.. ఒక బృందంగా సమర్ధవంతంగా స్పందించే టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ విధానంపై మంత్రులకు ఆదివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ, డేటా లీక్, భద్రతా లోపం లేదా అత్యవసర పరిస్థితుల్లో.. టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ విధానంలో భాగంగా లక్ష్యాలు, పాత్రల కేటాయింపు, సమస్య పరిష్కారం, నిర్ణయాలు తీసుకోవడం, లోపాలను గుర్తించడం వంటి అంశాలను మంత్రులు స్టడీ చేశారు.

## ◆ వీళ్లు.. గెలిచారు!




3

అవమానాలు, చులకనభావమే వారికి ఇంధనం. 'ఉరకలెత్తండి' అంటూ మంత్రి లోకేష్ వెన్నుతట్టడం.. నరాలు బిగుసుకున్న బలానికి కారణం భిన్నమైన ఈ రెండూ -ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులను ఎవరెస్ట్ శిఖరాగ్రానికి చేర్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 21మంది విద్యార్థులు, నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌పై విజయకేతనం ఎగురవేశారు. ప్రపంచానికి ఒక కొత్త పాఠాన్ని నేర్పారు. వెన్నుతట్టిన లోకేష్ అభినందనలు అందుకున్నారు.

## ◆ అప్రమత్తం



5

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజలను ఠారెత్తిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం సోమవారం ఎండల తీవ్రత అధికం. 23 మండలాల్లో తీవ్రమైన ఎండలు, 26 మండలాల్లో వడగాడ్పులకు అవకాశం ఉందని ప్రకటించింది. ప్రజలు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.




## వైసీపీ పాలన సాగుకు చీకటి యుగం!

● మంత్రి అచ్చెన్నాయుడు



5



4

## జగన్ పాలనలో విద్యుత్ సంక్షోభం

● మంత్రి కొల్లు రవీంద్ర

# ‘నో స్టాక్’.. కనిపించకూడదు!

- నేటిలోగా డీజిల్, పెట్రోల్ సప్లయ్ పెరగాలి
- ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోండి
- వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దు
- ఆయిల్ కంపెనీలు పాలసీలతో ఇబ్బంది పెడితే ఎలా?
- టెలీకాన్ఫరెన్స్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు
- సమస్య చక్కదిద్దేందుకు టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్

అమరావతి (చైతన్య రథం): పెట్రోల్, డీజిల్ విక్రయాల్లో డిమాండ్‌కి తగిన సప్లయ్ ఉండేలా చూడాలని, సోమవారంలోగా రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను, ఆయిల్ కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయం నుంచి ఆదివారం అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడిన సీఎం... రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తలెత్తడానికి గల కారణాలు తెలుసుకున్నారు. రిటైల్ ఔట్‌లెట్ల దగ్గర వాణిజ్య వినియోగదారులు కొనుగోళ్లు జరపడంవల్ల ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు వివరించారు. రాష్ట్రంలో సాధారణగా పెట్రోల్ రోజుకు 6,330 కేఎల్ అమ్మకాలు జరిగేవని, అయితే శనివారం ఒక్కసారిగా 34 శాతం డిమాండ్ పెరిగి 8,489 కేఎల్‌కు అమ్మకాలు చేరాయని, ఆదివారం కూడా సాధారణ డిమాండ్‌కన్నా 22 శాతం అధికంగా 7,750 కేఎల్ వినియోగం ఉందన్నారు. మరోవైపు డీజిల్ విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. సాధారణగా డీజిల్ రోజుకు 9,048 కేఎల్ అమ్మకాలు జరిగేవని, అయితే శనివారం ఒక్కసారిగా 16 శాతం డిమాండ్ పెరిగి 10,556 కేఎల్‌కు అమ్మకాలు చేరాయని, ఆదివారం కూడా సాధారణ డిమాండ్ కన్నా 3 శాతం




అధికంగా 9,392 కేఎల్ వినియోగం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనికితోడు నయారా, రిలయన్స్, జియోవంటి ప్రైవేట్ ఆపరేటర్లు కూడా తమ కంపెనీ బంకులకు సప్లయ్ నిలిపివేయడం కూడా సమస్యను మరింత తీవ్రతరం చేశాయని జిల్లా కలెక్టర్లు వివరించారు.

### అనుమతులపై పునరాలోచన చేస్తాం

మరోవైపు కంపెనీలు రిటైల్ ఔట్ లెట్లకు ఇంతకుముందులా క్రెడిట్ ఇవ్వడం లేదని అధికారులు తెలుపగా, ఎందుకు క్రెడిట్ నిలిపేశారని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ కంపెనీల ప్రతినిధులను సీఎం ప్రశ్నించారు. కంపెనీలు రిటైల్ ఔట్ లెట్ల మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలను, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతుల విషయం పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీల అసంబద్ధ నిర్ణయాల కారణంగా ప్రజలు ఇబ్బందిపడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజల నిత్యావసరాలకు సంబంధించిన అంశంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆయిల్ కంపెనీలకు తేల్చిచెప్పారు. గురువారమే సమస్యను గుర్తించామని అధికారులు చెప్పగా... మూడు రోజుల క్రితమే సమస్య గుర్తించినప్పుడు ఎందుకు పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య తలెత్తిన తరువాత, ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో తనకు నివేదికలు ఇవ్వడం కాదని... ఫలితాలు చూపించాలని సీఎం స్పష్టం చేశారు.

### రైతులకు కూపన్ విధానం పరిశీలించండి

మరోవైపు మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఒక్కసారిగా సమస్య తలెత్తడంపై విచారణ జరపాలని చెప్పారు. అగ్రి, ఆక్వాకల్చర్ అవసరాలు కూడా పెరిగాయని... వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని స్పష్టం చేశారు. రైతులకు కూపన్ విధానం ప్రవేశ పెట్టే ఆలోచన కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు చేయాలని సూచించారు. ప్రతీ బంక్ దగ్గర రెవెన్యూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా, సీసీ కెమేరాల ద్వారా పర్యవేక్షణ జరపాలన్నారు. ఎక్కడా బ్లాక్‌లో అమ్మకాలు జరగకూడదని చెప్పారు. సోమవారంనాటికి ఎక్కడా నో స్టాక్ బోర్డులు కనిపించకూడదని చెప్పారు.



# టెక్‌మ్యాప్‌లో విశాఖకు చోటు

- గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు విశాఖ జిల్లాలో శంకుస్థాపన
- 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- గిగా వాట్ సామర్థ్యంతో ఏర్పాటు
- 28న తర్లువాడలో సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన
- గూగుల్ రాకతో విశాఖకు విశ్వఖ్యాతి-టెక్ కంపెనీల ఆసక్తి

అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ టెక్ దిగ్గజం గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ఏపీలో సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 28న విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అతిపెద్ద హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో దేశ టెక్నాలజీ రంగంలో కొత్త చరిత్ర ఆవిష్కృతం కానుంది. ఆసియా ఖండానికే కీలకమైన ఏఐ గేట్‌వేగా విశాఖ అవతరించనుంది. అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో అంతర్జాతీయ టెక్ మ్యాప్‌లో విశాఖ నగరం శాశ్వతంగా చోటు సంపాదించనుంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన మెగా డేటా సెంటర్ విశాఖ నగరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్ నగరాల సరసన చేరనుంది. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా గిగావాట్ సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. కూటమి ప్రజా ప్రభుత్వం పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలు చేస్తుండటంతో గూగుల్ డేటా సెంటర్ సాకారం కానుంది. త్వరలోనే అందుబాటులోకి రానున్న సబ్ సీ కేబుల్ వ్యవస్థ ద్వారా



విశాఖకు వివిధ దేశాలతో నేరుగా అనుసంధానం ఏర్పడనుంది. ఈ డేటా సెంటర్ ద్వారా భారీగా డేటా స్టోరేజితోపాటు ఏఐ క్లౌడ్ ఇన్ ఫ్రా అందుబాటులోకి రానుంది.

### పోర్టు సిటీ నుంచి డేటా సిటీగా విశాఖ

విశాఖపట్నం తీరప్రాంతం కావడంతో అంతర్జాతీయ సముద్రగర్భ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఎంతో అనుకూలం. తర్లువాడ, అడవివరం, రాంబిల్లి ప్రాంతాల్లో సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో, గిగావాట్ సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టులో అదానీ కనెక్ట్స్, ఎయిర్ టెల్ నెక్స్‌ట్రాలాంటి సంస్థలు ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.5 గిగా వాట్ల సామర్థ్యంతో మల్టీ-గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలనేది ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యం. గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టు కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాకుండా, భారీగా ఉపాధి అవకాశాలను సృష్టించనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ ఆపరేషన్స్, మెయింటెనెన్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఆర్కిటెక్చర్, డేటా సైంటిస్ట్‌వంటి రంగాల్లో వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ల ద్వారా వచ్చే ఆదాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయనుంది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలో అనుబంధ రంగాలనుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. పవర్ సిస్టమ్స్, కూలింగ్ టెక్నాలజీ, సర్వర్ తయారీ, నెట్‌వర్కింగ్‌వంటి రంగాల్లో స్థానికంగా మాన్యుఫాక్చరింగ్ యూనిట్లతో ఏఐ ఏకోసిస్టమ్ ఏర్పాటు కానుంది.

### విశాఖకు అంతర్జాతీయ హంగులు

గూగుల్ ఏఐ క్లౌడ్ సేవల ద్వారా విశాఖ ఆసియాలోనే ప్రధాన కేంద్రంగా మారే అవకాశం ఉంది. దీంతోపాటు ఏఐ ఆధారిత కంపెనీలకూ విశాఖ గమ్యస్థానంగా మారే అవకాశాలున్నాయి. ఏఐ ఎకోసిస్టమ్‌తో ఐటీ స్టార్టప్‌లు, రీసెర్చ్ సెంటర్లు క్లౌడ్, సెమీ కండక్టర్ కంపెనీలు విశాఖకు క్యూకట్టే అవకాశముంది. గూగుల్ సహా ఇతర టెక్ కంపెనీలు ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ల కోసం గ్రీన్ ఎనర్జీని సరఫరా చేసేందుకు వీలుగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రముఖ టెక్ సంస్థలన్నీ విశాఖవైపు చూస్తుండటంతో ఇప్పుడు నగరానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లాంటి అంతర్జాతీయస్థాయి మౌలిక సదుపాయలు కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. వికసిత్ భారత్ 2047 విజన్‌కు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్లోబల్ టెక్ కేంద్రంగా మార్చే క్రమంలో గూగుల్ పెద్ద ముందడుగు కానుంది.




*గూగుల్ డేటా సెంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని ఏజెన్సీ గేట్‌వే వద్ద గిరిజన విద్యార్థులు, కొంతమంది యువకులు ఫ్లాష్ మాబ్ నిర్వహించారు.*



# శిఖరాగ్రాన్ని ముద్దాడిన ప్రత్యేక ప్రతిభావంతులు

- వైకల్యాన్ని జయించి.. ఎవరెస్ట్‌ను అధిరోహించి..
- తెలుగుతేజాలు 21మంది శిఖరారోహణ!
- ప్రపంచంలోనే తొలిసారిగా దివ్యాంగుల ట్రెక్కింగ్
- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏపీ సర్కారు
- విజేతలను అభినందించిన విద్యా మంత్రి లోకేష్
- హర్షం వ్యక్తం చేసిన విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు




అమరావతి (చైతన్య రథం): "సరిగ్గా నడవలేడు, వినపడదు.. ఈ అబ్బాయి కొండలెక్కుతాడా?" లేదా "ఇంత కష్టమైన పని నీకెందుకు, ఇంట్లో కూర్చోవచ్చు కదా" వెటకారపు మాటలు..

"దినసరి కూలీల బిడ్డలు.. తిండికే కష్టమైన పరిస్థితుల్లో మీకు ఈ సాహసయాత్రలెందుకు?" అనే ప్రశ్నలు.

"పెద్ద పెద్ద వాళ్ళకే సాధ్యం కానిది, ఈ పేద పిల్లలేం చేస్తారు?" అనే చిన్నచూపు. ఇవన్నీ ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన 21మంది దివ్యాంగ చిన్నారులకు సమాజం నుంచి ఎదురైన చేదు అనుభవాలు, అవమానాలు, వెటకారాలు. కానీ వారిలో కసి 'ఎవరెస్ట్'కంటే ఎత్తయినది. ఆ శిఖరాగ్రాన వారు ఎగిరేసిన విజయ పతాకమే తమను తక్కువ చేసిన మాటలకు ఇచ్చిన గట్టి సమాధానం. ఈ రోజువారు బేస్ క్యాంప్ మీద నిలబడి చూస్తుంటే, ఆ అవమానాలన్నీ చాలా చిన్నవిగా కనిపించాయి. ఆ అవమానాలే వారికి ఇంధనాలయ్యాయి. అవమానాలే లేకపోతే, ఇంతటి గొప్ప విజయం సాధించాలనే పట్టుదల వారిలో ఉండేది కాదేమో! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 21మంది ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు, నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌పై విజయకేతనం ఎగురవేసి, ప్రపంచానికి ఒక కొత్త పాఠాన్ని నేర్పారు.




### దేశంలో తొలిసారి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

ప్రత్యేక ప్రతిభావంతులకు ఏపీ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ప్రపంచంలోనే మొదటిసారిగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల బృందం నేపాల్ ఎవరెస్ట్ శిఖర అధిరోహణ యాత్ర చేపట్టడం ప్రపంచంలో ఇదే తొలిసారి. 21మంది విద్యార్థుల బృందం ఏప్రిల్ 15న నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకున్నారు. ఏప్రిల్ 15నుంచి 16 రోజులపాటు ఈ సాహసయాత్ర సాగింం. 5,364 మీటర్ల ఎత్తులోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతినుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు అధిరోహించారు. వీరిలో 8మంది బాలికలు, 13 మంది బాలురున్నారు. వీరితోపాటు అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ పర్వతారోహకులు షేక్ హిమాన్ష, మలావత్ పూర్ణ, సమగ్ర శిక్ష స్పోర్ట్స్ విభాగం నుండి కె.శంకరయ్య పాల్గొన్నారు.

> ## రేపటి తరానికి 'రోల్ మోడల్స్'
>
> *ప్రపంచ చరిత్రలోనే తొలిసారిగా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 21మంది ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించడం గర్వంగా ఉంది. సాధారణంగా వైకల్యాన్ని అడ్డంకిగా భావించే లోకానికి మీ ఆత్మవిశ్వాసం ఒక గొప్ప సమాధానం. 5,364 మీటర్ల (17,598 అడుగులు) ఎత్తులో ఉండే ఆ మంచు శిఖరాలను అధిరోహించడమంటే.. కేవలం ఒక కొండను ఎక్కడం మాత్రమే కాదు. మీపై ఉన్న అపనమ్మకాలను, అవమానాలను అధిగమించి శిఖర సమానమైన ఎత్తుకు ఎదగడం. ప్రతి ఏటా ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రత్యేక ప్రతిభావంతులను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. మీ వెనుక ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుంది. మీరు కేవలం విద్యార్థులు మాత్రమే కాదు, రేపటి తరానికి మీరు 'రోల్ మోడల్స్'. మీరందరూ సురక్షితంగా, విజయవంతంగా సాహసయాత్రను పూర్తి చేసి వస్తున్నందుకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.*
>
> **–నారా లోకేష్, విద్య, ఐటీ శాఖల మంత్రి**

### మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహం

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సాహస యాత్రను క్యాంప్ ఆఫీసు నుండి స్వయంగా ప్రారంభించి, విద్యార్థులలో స్థయిర్యాన్ని నింపారు. "మీలో ఉన్న పట్టుదలే మిమ్మల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది" అని ఆయన ఇచ్చిన పిలుపు విద్యార్థులకు కొండంత అండగా నిలిచింది.

### అండగా నిలిచిన సమగ్రశిక్ష

సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో విద్యార్థులకు గండికోట అడ్వెంచర్ అకాడమీలో, లద్దాఖ్‌లో కఠినమైన శిక్షణ అందించారు. ప్రభుత్వం తరపున ఈ యాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చూసుకున్నారు.

### కఠిన శిక్షణ.. అలుపెరుగని పట్టుదల

ఈ విద్యార్థులకు గండికోట అడ్వెంచర్ అకాడమీలో తొలి అడుగులు నేర్పారు. అక్కడినుంచి లద్దాఖ్‌లోని మైనస్ 5 డిగ్రీల గడ్డకట్టే చలిలో విద్యార్థులు కఠిన శిక్షణ పొందారు. గండికోటలో 45 రోజులు, లద్దాఖ్‌లో 15 రోజులు శిక్షణలో కొండలను అధిరోహించడంలో వేగాన్ని పెంచుకున్నారు. ఈ విజయం కేవలం ఆ 21మంది విద్యార్థులది మాత్రమే కాదు, సమాజంలో వివక్షను ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ ఇది ఒక గొప్ప స్ఫూర్తి. ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు సరైన వేదిక కల్పిస్తే వారు ఆకాశమే హద్దుగా రాణిస్తారని ఈ 'నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర' నిరూపించింది.

### తల్లిదండ్రుల హర్షం

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలనుంచి వచ్చిన ఈ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విజయం చూసి ఉద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపిందని, వారిలో సొంతంగా బతకగలమనే ధైర్యాన్ని నింపిందని కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థుల బృందం

కాలగట్ల శివ లక్ష్మి (9వ తరగతి, వినికిడి లోపం, కర్నూలు), ఎస్‌డి రిహానా (9వ తరగతి, వినికిడి లోపం, కర్నూలు), బోడిరెడ్డి సింధు (ఇంటర్ ద్వితీయ, వినికిడి లోపం, తిరుపతి), నీలకంటి మధు తనూజ (9వ తరగతి, వినికిడి లోపం, నంద్యాల), దూదేకుల అభిధ యశ్విన్ (9వ తరగతి, లోకోమోటర్ వైకల్యం, నంద్యాల), బండి స్వాతి (9వ తరగతి, దృష్టి లోపం, నంద్యాల), ఎర్రమాల కీర్తన (8వ తరగతి, లోకోమోటర్ వైకల్యం, నంద్యాల), పితాని రూపసాయి శ్రీ (9వ తరగతి, వినికిడి లోపం, కాకినాడ), చల్లా పవన్ కుమార్ (10వ తరగతి, లోకోమోటర్ వైకల్యం, అనకాపల్లి), లెక్కల హరి శ్రీ దుర్గా ప్రసాద్ (10వ తరగతి, వినికిడి లోపం, విశాఖపట్నం), పాసల ప్రసాద్ (10వ తరగతి, మేధో వైకల్యం, శ్రీ సత్యసాయి జిల్లా), పత్తికొండ పునీత్ సాయి (10వ తరగతి, వినికిడి లోపం, తిరుపతి), వెలుగు జ్ఞాన సాయి (9వ తరగతి, లోకోమోటర్ వైకల్యం, శ్రీకాకుళం), యర్లబోయిన వెంకీ (10వ తరగతి, వినికిడి లోపం, వైఎస్‌ఆర్ కడప), బుడిద మణికంఠ (ఇంటర్ 1వ సంవత్సరం, లోకోమోటర్ వైకల్యం, శ్రీకాకుళం), అంబటి తెలుగు దేవేంద్ర (10వ తరగతి, వినికిడి లోపం, నంద్యాల), తలారి మధు మనోజ్ (10వ తరగతి, లోకోమోటర్ వైకల్యం, నంద్యాల), దూదేకుల మౌలాలి (10వ తరగతి, లోకోమోటర్ వైకల్యం, నంద్యాల), గట్టెం విశ్వాస్ (10వ తరగతి, దృష్టి లోపం, విజయవాడ), బెల్లపు దిలీప్ కుమార్ (ఇంటర్ ప్రథమ, మేధో వైకల్యం, అన్నమయ్య జిల్లా), అన్నంనేడి దైవ వెంకట సత్యనారాయణ (10వ తరగతి, వినికిడి లోపం, పశ్చిమ గోదావరి).



చైతన్యరథం

# గ్లోబల్ ఏఐ హబ్‌గా విశాఖపట్నం

- గూగుల్ శంకుస్థాపనతో చారిత్రాత్మక మలుపు
- చంద్రబాబు విజన్-లోకేష్ కృషి ఫలితం
- ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ ఏఐ టెక్ యుగారంభం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం(చైతన్యరథం): ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ డేటా సెంటర్ నిర్మాణ శంకుస్థాపన కార్య క్రమానికి విశాఖపట్నం సర్వం సిద్ధమైందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షు డు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజె క్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. సుమారు 15 బిలియన్ డాలర్లు (రూ.1.35 లక్షల కోట్లు) విపులమైన పెట్టుబడితో 601 ఎకరాల విస్తీర్ణంలో రూపుది ద్దుకోనున్న ఈ మెగా ప్రాజెక్టు 2028 జూలై నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నూతన శక్తినిస్తూ, లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. ఈ శంకుస్థాపనతో విశాఖపట్నం రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయి. ప్రపంచ స్థాయి సాంకేతిక మౌలిక వసతులు, భారీ పెట్టుబడులు, ఐటీ ఆధారిత పరిశ్రమలతో విశాఖనగరం గ్లోబల్ ఏఐ హబ్‌గా అవతరించి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నాలజీ నగరంగా ఎదగనుంది. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇంధనంగా నిలిచి, యువత భవిష్యత్తును మార్చే గేమ్‌చేంజర్‌గా మారుతుంది" అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, పెట్టుబడులకు అనుకూల విధానాలు, పరిపాలనా చురుకుదనం వల్ల గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలను ఆకర్షిస్తున్నాయని కొనియాడారు. లోకేష్ నిరంతర కృషి, వ్యూహాత్మక దృష్టి, వేగవంతమైన అమలు సామర్థ్యమే ఈ భారీ పెట్టుబడికి పునాది వేసిందని ప్రశంసించారు. గ్లోబల్ ఇన్వెస్టర్లతో సమన్వయం చేస్తూ రాష్ట్రానికి పెట్టుబడులను రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

### పరిపాలనా దక్షతకు నిదర్శనం

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' ద్వంద్వ సూత్రాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దేశానికే ఆదర్శం. ఎకనమిక్ టైమ్స్ సంస్థ అందజేసిన "బిజినెస్ రిఫా ర్మర్ అవార్డు" పరిపాలనా దక్షతకు నిదర్శనం. ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, హార్టీకల్చర్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకుసాగుతున్నారు. విజన్ 2020తో అభివృద్ధికి బాటలు వేసిన చంద్రబాబు.. విజన్ 2047తో నవ్యాంధ్రను దేశంలో అగ్ర గామిగా నిలబెట్టేందు కు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్ర మొత్తం టెక్నాలజీ, పరిశ్రమల కేంద్రం గా రూపుదిద్దు కుని మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అనుభవం లభించి ప్రపంచస్థాయి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.

ఇది కేవలం ఒక డేటా సెంటర్ ప్రాజెక్టు మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలిచే అభివృద్ధి యుగానికి నాంది పలికే మహత్తర ఘట్టమని స్పష్టం చేశారు. గూగుల్ పెట్టుబడి రాష్ట్రాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యాప్‌పై మరింత పటిష్టంగా నిలబెట్టే చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో విద్యుత్ సంక్షోభం

- కూటమి వచ్చాక ట్రూడౌన్ అమలు చేశాం
- సంస్కరణలతో మిగులు విద్యుత్ సాధించాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): మచిలీపట్నం బచ్చుపేటలో రూ.6.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11కేవీ ఇండోర్ విద్యుత్ ఉప కేంద్రానికి మంత్రి కొల్లు రవీంద్ర శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబుదే. గత ఐదేళ్ల జగన్ నిర్వాకంతో విద్యుత్ ఛార్జీలు, కష్టాలు పెరిగాయి మచిలీ పట్నంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసి చూపిస్తా మని స్పష్టం చేశారు. అత్యంత అధునాతన సదుపాయాలతో ఇండోర్ అండర్ గ్రౌండ్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం అభినం దనీయమన్నారు. మచిలీపట్నంలో 70 వేలు, రూరల్‌లో 30 వేలు, 3500 వరకు ఆక్వా కనెక్షన్లు ఉన్నాయి. ఆక్వాకు రూ.1.50, ఎస్సీ, ఎస్టీ, నాయి బ్రాహ్మణ, చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాష్ట్ర విభజనతో విద్యుత్ కొరత నెలకొన్నప్పటికీ 2014-19 మధ్య సంస్కరణలతో మిగులు విద్యుత్ సాధించాం. సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు సోలార్, విండ్, హైడల్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చాం. నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు పరిశ్రమలు వస్తాయి. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయడంతో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం మొదలైంది. యూనిట్ రూ.4కి చేసుకున్న ఒప్పందాల ను రద్దుచేసి రూ.18కి కొనుగోలు చేసి కమీషన్లు దండుకున్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజా నెత్తిన రూ.32 వేల కోట్ల ధరల భారం మోపారు. కూటమి అధికారంలోకి వచ్చాక చరిత్రలో తొలిసారిగా విద్యుత్ చార్జీలను తగ్గించి ట్రూ డౌన్ అమలు చేశాం. అనకాపల్లిలో 5000 కోట్ల పెట్టుబడితో సోలార్ ప్యానెల్ తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశాం. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభు త్వం ప్రకటించిన సూర్యఘర్ పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియో గం చేసుకోవాలి. నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు లక్షల నిర్దేశించుకున్నామని వివరించారు. మచిలీపట్నం పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. ఆధారిత పరిశ్రమలు వస్తాయి. అందుకు అవస రమైన స్థాయిలో విద్యుత్ సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

# స్వీయ గణనపై అవగాహనకు 5కే రన్

### పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి




విజయనగరం (చైతన్యరథం): సాలూరు పట్టణంలో స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 5కే రన్ నిర్వహిం చారు. మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు. ప్రజలు స్వయంగా జన గణనలో తమ వివరాలను నమోదు చేసుకునే ప్రక్రియపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందించేందుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఎంతో కీలకమని మంత్రి తెలిపారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అధికా రులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 5కే రన్ ర్యాలీ ద్వారా ప్రజల్లో మంచి అవగాహన, స్పందన కనిపించిందని హర్షం వ్యక్తం చేశారు.

# వేదనారాయణస్వామి బ్రహ్మోత్సవాల

### పోస్టర్లు, బుక్‌లెట్ ఆవిష్కరణ

- మే 1 నుంచి 9 వరకు కార్యక్రమాలు
- భక్తులకు సౌకర్యంగా విస్తృత ఏర్పాట్లు
- ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు
- టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర





తిరుపతి (చైతన్యరథం): నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయంలో మే 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బుక్‌లెట్‌ను టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర ఆదివారం తిరుపతిలోని ఈవో బంగ్లాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపా రు. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, మాడవీధుల్లో కూల్ పెయింట్, తాగునీటి సదుపాయాలు, ఎప్పటికప్పుడు నీటి పిచికారీ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, క్యాలెండర్లు, ఫ్లెక్సీలు, ఆర్చీలు ఏర్పాటు చేయా లని సూచించారు. ప్రతిరోజు వాహన సేవల సందర్భంగా భజన లు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదనంగా మొబైల్ మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బంది, వాహన పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేపట్టాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కటాక్షానికి పాత్రులు కావాలని ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మే నెలలో తిరుమలలో విశేష పర్వదినాలు

మే నెలలో తిరుమలలో నిర్వహించే విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి. మే 1న కూర్మ జయంతి, పౌర్ణమి గరుడసేవ, మే 2న అన్నమాచార్య జయంతి, మే 3న పరాశర భట్టర్ వర్ష తిరు నక్షత్రం, మే 12న హనుమజ్జయంతి, మే 21న నమ్మాళ్వార్ ఉత్సవారంభం, మే 26న వరదరాజస్వామి వర్ష తిరు నక్షత్రం, మే 30న నమ్మాళ్వార్ శాత్తుమొర

# రైల్వే బ్రిడ్జి కూలిన ఘటనలో 108 అత్యవసర సేవలు

### - ఆసుపత్రికి సురక్షితంగా ఏడుగురు కార్మికులు




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ పరిధిలోని తుంగలంలో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి కూలిన ఘటనలో 108 అత్యవసర వైద్యసేవలు సత్వరమే స్పందించి బాధితులకు అండగా నిలిచాయి. తుంగలం వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా మూడు మరియు నాలుగవ పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూ లింది. ఈ ప్రమాదంలో అక్కడ పని చేస్తున్న ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమాచారం అందిన వెంటనే 108 అంబులెన్స్‌లు అత్యంత వేగంగా సంఘటనా స్థలాని కి చేరుకున్నాయి. శిథిలాల నుంచి బయటకు తీసిన ఏడుగురు కార్మికులకు 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి వారి పరిస్థితి విషమించకుండా స్థిరీకరించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

చైతన్యరథం

# వైసీపీ పాలన వ్యవసాయానికి చీకటి యుగం

- వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దుష్ప్రచారం
- కూటమి ప్రభుత్వంతోనే రైతుకు నిజమైన భరోసా
- నీలి పత్రిక అబద్ధాలపై మంత్రి అచ్చెన్న ధ్వజం
- రైతులే జగన్‌రెడ్డికి బుద్ధి చెబుతారని హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): సాక్షి పత్రికలో వ్యవసాయంపై ప్రచురితమైన వక్రీకృత కథనాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు కౌంటర్ ఇచ్చారు. రైతుల కష్టాలను కావా లనే వక్రీకరించి ఒకటి రెండు ప్రాంతాల్లో ఉన్న సాధారణ పరిస్థి తులను మొత్తం రాష్ట్రానికి వర్తింపజేసి సంక్షోభంలా చిత్రీకరిం చడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన కుట్రపూరిత ప్రచా రమని మండిపడ్డారు. "కూరగాయలు రోడ్లపై పారేస్తున్నారు, రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారు" అంటూ ప్రచారం చేయడం పచ్చి అబద్ధమని, ఇది వైసీపీ స్క్రిప్ట్‌ను అమలు చేస్తున్న నీలిపత్రిక సాక్షి ప్రయత్నమని తేల్చిచెప్పారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, రైతు లకు సరైన మద్దతు ధరలు కల్పించకపోవడం, మార్కెట్‌లో సమ యానికి జోక్యం చేసుకోకపోవడం, ఇన్‌పుట్ సబ్సిడీల్లో తీవ్ర ఆల స్యం చేయడం వల్లే అప్పట్లో నిజంగానే రైతులు పంటలు రోడ్లపై పారేయాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సాక్షి ద్వారా అబద్ధాల ప్రచారం చేయిస్తున్నా రని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుకు లాభదా యకమైన వ్యవసాయం అందించేందుకు మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిల్వ సదుపాయాలు, రవాణా, ధరల స్థిరీకరణ చర్యలు సమగ్రంగా అమలు చేస్తోందని, ఆ ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. వైసీపీ తప్పుడు ప్రచారం ఆపకపోతే రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలకు ప్రజలే తగిన సమాధా నం ఇస్తారని హెచ్చరించారు.

**నీలి పత్రిక అబద్ధాలు..ఇవీ వాస్తవాలు**

రాష్ట్రంలో కూరగాయలు, పండ్ల ధరలపై "సాక్షి" పత్రిక అదే పాత, అసత్య సమాచారాన్ని పునరావృతంగా ప్రచురిస్తూ రైతులు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి, టమోటా, అరటి, బొప్పాయి పంటలు రబీ సీజన్ ముగింపు దశలో ఉండి కోతలు దాదాపు పూర్తయ్యాయి. ఉల్లిపాయలు 3740 హెక్టార్లలో సాగు జరగగా 97 శాతం కోత పూర్తై సుమారు 3500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండి ప్రస్తుతం కిలోకు రూ.5.80 ధర ఉంది. టమోటాలో 12,676 హెక్టార్లలో సాగు జరిగి 8,500 హెక్టార్లలో కోత పూర్తయి మిగతా ప్రాంతాల్లో కొనసాగుతూ మొత్తం 54,290 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండి ప్రస్తుతం కిలోకు రూ.15 నుంచి రూ.21 వరకు ధరలు నమోదవుతున్నాయని తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మార్కెట్ కమిటీలో 26-04-2026 నాటికి 276 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మంచి నాణ్యతకు రూ.32-36, మధ్యస్థానికి రూ.27-31, సాధారణ నాణ్యతకు రూ.20-26 ధరలు ఉండగా, పుంగనూరు మార్కెట్‌లో 10 కిలోలకు గరిష్ఠంగా రూ.360, కనిష్ఠంగా రూ.214, మోడల్ ధర రూ.287గా ఉండి మొత్తం 390.10 మెట్రిక్ టన్నుల సరుకు వచ్చినట్లు పేర్కొన్నారు. అనం తపురం జిల్లాలో అరటి పండ్లకు ఇప్పటివరకు 85,326 నుంచి 90,210 మెట్రిక్ టన్నుల ఎగుమతులు జరగగా, యుద్ధానికి ముందు టన్నుకు రూ.20,000 నుంచి రూ.23,000 ధరలు ఉండగా ప్రస్తుతం ఫార్మ్ గేట్ వద్ద ఏ గ్రేడ్ రూ.8-10/కిలో, దీ గ్రేడ్ రూ.6-8/కిలో, సీ గ్రేడ్ రూ.4-5/కిలో ధరలు కొనసాగు తున్నాయని, ఇంకా 93 హెక్టార్లలో కోత మిగిలి ఉండి సుమారు 1,382 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అందుబాటులో ఉందని తెలిపా రు. బొప్పాయి పంటలో ఇంకా 48 హెక్టార్లలో కోత మిగిలి ఉండి సుమారు 3,210 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉండగా ప్రస్తుతం 1వ రకం రూ.7-8, 2వ రకం రూ.6-7, 3వ రకం రూ.5-6 కిలో ధరలు కొనసాగుతున్నాయని చెప్పారు.

**అరటి, టమోటా వాస్తవ పరిస్థితి ఇదే**

కడప జిల్లాలో అరటి పంటలో ఇంకా 1,170 హెక్టార్లలో కోత మిగిలి ఉండగా బంచ్ కట్టింగ్‌కు టన్నుకు రూ.8,000 నుంచి రూ.11,000, హ్యాండ్స్ కట్టింగ్/బాక్సింగ్‌కు టన్నుకు రూ. 12,000 నుంచి రూ.14,000 వరకు ధరలు లభిస్తున్నాయని తెలిపారు. మొత్తం పరిస్థితిని పరిశీలిస్తే ఎక్కువ పంటలు ముగింపు దశలో ఉండటం వల్ల నాణ్యతలో మార్పులు, సరఫరాలో హెచ్చు తగ్గులు సహజమని, గతంలో తక్కువ నాణ్యత, సీజనల్ ఫ్లక్చుయే షన్స్ సమయంలో నమోదైన ధరలను ఇప్పటికీ ఉన్నట్లుగా చూపిం చడం పూర్తిగా తప్పుదారి పట్టించే చర్య అని వివరించారు. ముఖ్యంగా టమోటా ధరలు ప్రస్తుతం మంచి స్థాయిలో ఉండి సాగు వ్యయంతో పోలిస్తే రైతులకు లాభదాయకంగానే ఉన్నాయని స్పష్టం చేశారు. రైతుల్లో భయాందోళనలు సృష్టించే తప్పుడు ప్రచా రాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు, రైతు సంక్షేమమే ప్రభు త్వ ప్రధాన లక్ష్యమని, మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవే క్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు.

**మార్కెట్ ధరలే ఎక్కువ**

22-04-2026 నాటికి ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం కనీస మద్దతు ధరల (వెంఎస్‌పీ) కంటే మార్కెట్ ధరలు ఎక్కువగా ఉన్నాయని స్పష్టం చేశారు. వరి గ్రేడ్-ఎకు మార్కెట్ ధర రూ.2500, వరి కామన్‌కు రూ.2400గా నమోదయ్యాయి. జొన్న (హైబ్రిడ్)కు 1900-1950, జొన్న మాల్దాండి రూ.5500, రూ.5875 (ద్వారా మార్క్‌ఫెడ్), పత్తి రూ.8689-9072, మీడియంకు, రూ.6500-6700గా నమోదయ్యాయి. పసుపుకు రూ.11600-11750, మిర్చికి రూ.13500-22800 (కామన్), రూ.13500-22500 (స్పెషల్), రూ.7500-11800 (తెల్ల)గా ఉన్నాయి. ఉల్లిపాయకు రూ.1300, నిమ్మకాయలు ఎలూరు రూ.7500-11500-16000, తెనాలి రూ.8000-10000-12500, పొదలకూరు రూ.10000-14000-17000గా ఉన్నాయి. కొబ్బరికాయలో కాప్రా రూ.15500-16500, డ్రై కొబ్బరి రూ.28000-30000, గటగటా రూ.23000-25000, వాటర్ కొబ్బరి రూ.15000-17000గా నమోదయ్యాయి. ఈ గణాంకాలన్నిం టిని పరిశీలిస్తే రైతులకు ఎంఎస్‌పీ కంటే మెరుగైన ధరలు లభిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తోందని తెలిపారు.

# సైబర్ సెక్యూరిటీపై మంత్రులకు శిక్షణ



**ఆరో రోజూ సింగపూర్‌లో పర్యటన**

సింగపూర్/ అమరావతి(చైతన్యరథం): సింగపూర్‌లో ఆరో రోజు మంత్రుల పర్యటన కొనసాగింది. ఏదైనా ఒక సమస్య తలెత్తినప్పుడు క్లిష్ట పరిస్థితుల్లో ఒక టీంగా సమర్ధవంతంగా స్పందించే టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ విధానంపై మంత్రులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సైబర్ సెక్యూరిటీ, డేటా లీక్, భద్రతా లోపాలపైనా శిక్షణ జరిగింది. ఇందులో భాగంగా లక్ష్యాలు, పాత్రల కేటాయింపు, సమస్య పరిష్కారం, నిర్ణయాలు తీసుకోవడం, లోపాలను గుర్తించడం వంటి అంశాలను మంత్రు లకు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరించారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో మంత్రులు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి, వంగల పూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## చిన్నారిపై వైసీపీ నేత అత్యాచార యత్నం

- రుద్రంపేట ఘటనపై రాయపాటి శైలజ ఆరా
- చట్టపరమైన చర్యలకు అధికారులకు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): అనంతపురం జిల్లా రుద్రంపేటలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారయత్నం ఘటనపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ ఆరా తీశారు. ఆదివారం జిల్లా ఉన్నతాధికారులకు ఆమె ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని వారిని ఆదేశించారు. దీంతో బాధిత కుటుంబాన్ని ఉన్నతాధికా రులు పరామర్శించారు. ఈ ఘటనకు బాధ్యుడైన వ్యక్తిని కఠినంగా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి వారు హామీ ఇచ్చారు. న్యాయం చేస్తామని ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి వారు భరోసా కల్పించారు. ప్రభుత్వం తరపున అన్నివిధాలా అండగా ఉంటామ న్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చట్టపరమైన చర్యలు వేగవంతం చేస్తామని ప్రకటించారు. రుద్రంపేటలో ఆరేళ్ల వయసు ఉన్న చిన్నారిపై వైసీపీకి చెందిన నేత అత్యాచార యత్నానికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. నిందితుడిపై దాడి చేశారు. అనంతరం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు అతడిని అప్పగించారు. నిందితుడు వైసీపీ నేత కావడం, ఈ దురాగతానికి ఒడిగట్టడంపై స్థానికులు మండిపడ్డారు.

## 26 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

**విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**




అమరావతి(చైతన్యరథం): రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్ర తలు ప్రజలను ఠారెత్తిస్తున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లాలం టేనే హడలిపోపోతున్నారు జనాలు. ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సోమవారం ఎండల తీవ్రత అధికంగా ఉండనుందని తెలిపారు. 23 మండలాల్లో తీవ్రమైన ఎండలు, 26 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని ప్రకటించారు. వడగాడ్పులు, ఎండ తీవ్రత అధికంగా ఉండనున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**నేడు వడగాడ్పులు వీచే మండలాలు**

విజయనగరం జిల్లా బాడంగి, బొబ్బిలి, బొండపల్లి, దత్తిరా జేరు, మెంటాడ, రామభద్రాపురం, తెర్లాం, వంగర మండ లాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో బలిజిపేట, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, కురుపాం, మక్కువ, పాచిపెంట, పాలకొండ, పార్వతీపురం, సాలూరు, సీతంపేట, సీతానగరం, వీరఘట్టం మండలాలు, అల్లూరి జిల్లా అనంతగిరి మండలాల్లో వడగాడ్పుల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇక విజయనగరంలోని 8 మండలాలు, మన్యం 1, అల్లూరి 2, పోలవరం 7, అనకాపల్లి 1, కాకినాడ 2, తూర్పుగోదావరి 2, ఏలూరు 1, మార్కాపురం 1, వైఎస్సార్ 1 మండలాల్లోనూ వడగాడ్పుల ప్రభావం ఉంటుందని తెలిపారు.

## ఆపత్కాలంలో సంజీవని

- ప్రజల ప్రాణాలకు లైఫ్‌లైన్ '108'
- వేలాది మంది క్షతగాత్రులకు పునర్జన్మ
- గత 10 నెలల్లో 6.39 లక్షల మందికి అత్యవసర వైద్యసేవలతో ప్రాణదానం
- ఏపీ 108 సేవల అద్భుత ప్రస్థానం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ముఖ్యంగా ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే '108' అత్యవసర సేవలు నేడు రాష్ట్రంలో ఒక లైఫ్‌లైన్‌గా మారాయి. ఆధునిక సాంకేతికత, నిబద్ధ త కలిగిన సిబ్బందితో గడిచిన 10 నెలల్లో సాధించిన విజయాలు, సేవల వివరాలు ఇందుకు నిదర్శనం. గడిచిన 10 నెలల కాలంలో (మార్చి 2026 నాటికి) రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,39,809 కేసుల్లో108 సేవలు అత్యంత సమర్థవంతంగా నిర్వహించాయి. రోడ్డు ప్రమాదాలకు గురైన వేలాది మందిని అత్యంత వేగంగా ఆసుపత్రులకు చేర్చి వారికి 'గోల్డెన్ అవర్'లో ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలు పోశారు. గుండె సంబంధిత సంబంధించి కార్డియాక్ ఎమర్జెన్సీ సమయాల్లో అత్యవసర వైద్య సహాయం అందించడం ద్వారా మర ణాల రేటును గణనీయంగా తగ్గిం చగలిగారు.

గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో గర్భిణులను ప్రసవ సమ యంలో సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంలో మా అంబు లెన్స్‌లు కీలక పాత్ర పోషించాయి. ఇటీవల జరిగిన బస్సు-ట్రక్ ప్రమాదంలో కూడా 24 మంది క్షతగాత్రులను నిమిషాల వ్యవధి లోనే ఆసుపత్రికి తరలించి ప్రాణాపాయం నుంచి తప్పించా రు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ధ్యేయంగా పైలట్లు, ఈఎంటీ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు.

## విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం

**సకాలంలో స్పందించిన 108 సేవలు**

**ఇద్దరు యువకులకు తప్పిన ప్రాణాపాయం**

గుంటూరు(చైతన్యరథం): మంగళగిరి సమీపంలోని విజయవాడ హైవేపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరు యువకులకు 108 అత్యవసర సేవలు అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. ప్రమాదంలో డి.విజయ్ (20), ఎన్.దినేష్ (20) అనే ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడగా సమాచారం అందిన నిమిషాల్లోనే 108 చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి వారి పరిస్థితిని నిలకడగా మార్చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది చూపిన చొరవను స్థానికులు అభినందించారు.

# సీకేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

## అధికారులకుఎ డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పిలుపు



సాలూరు (చైతన్యరథం): ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా సీకేవైసీ ప్రక్రియ అమలు చేయాలని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. సాలూరు డీసీసీబీ బ్రాంచ్‌ను ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, బ్యాంకులో జరుగుతున్న సీకేవైసీ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఖాతాదారు తప్పనిసరిగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే కొంతమంది ఖాతాదారులు ఇంకా ఈ ప్రక్రియలో వెనుకబడి ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం, ఆదివారం సెలవు రోజుల్లో కూడా ప్రత్యేకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. బ్యాంకులో జరుగుతున్న సీకేవైసీ ప్రక్రియను స్వయంగా పరిశీలించిన చైర్మన్, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఖాతాదారుని చేరుకునే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం కారణంగా జ-ఖజ పూర్తి చేయని ఖాతాదారులు ఎక్కువగా ఉన్నారని, అందువల్ల గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఖాతాదారుల సందేహాలను తక్షణమే నివృత్తి చేస్తూ, స్నేహపూర్వక సేవల ద్వారా బ్యాంకుపై నమ్మకాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఆదివారం సెలవు రోజు కూడా సేవలందిస్తూ బాధ్యతతో పని చేసిన బ్యాంకు సిబ్బంది పనితీరుపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.



విజయనగరం (చైతన్యరథం): పట్టణంలోని 36వ డివిజన్ వైసిపి పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ బాలి పద్మావతి, తన భర్త బాలి కృష్ణారావు, వార్డు ప్రధాన కార్యదర్శి ఎర్ర చిన్నారావు, ముఖ్య నాయకులు మజ్జి చంద్రశేఖర్, ఎర్రాజీ పృథ్విరాజ్‌తో పాటు సుమారు 200 కుటుంబాల వారు ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సమక్షంలో పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాతో పార్టీ లోకి ఆహ్వానించారు.

# సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం

## ఈటీ అవార్డుపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, సంస్కరణలకు, పారదర్శక పాలన తీరుకు ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డు నిదర్శనమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యుడు జీవీ ఆంజనేయులు కొనియాడారు. ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈవెంట్‌లో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఈ అవార్డు పురస్కారాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చేతుల మీదుగా స్వీకరించడం ఎంతో సంతోషకరమన్నారు. ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ " సుపరిపాలన, సంస్కరణలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని చీఫ్ విప్ జీవి హర్షం వ్యక్తం చేశారు.

# వేగావతి వంతెన పునర్నిర్మాణ పనులు ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం శివరాంపురం గ్రామ శివారులోని వేగావతి నదిపై వంతెన పునర్నిర్మాణ పనులను ఆదివారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. పదహారేళ్లుగా ఈ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్థానికులు, పరిసరా గ్రామల ప్రజలు ప్రభుత్వ పెద్దలు, అధికారులకు విన్నవించుకున్నారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం ఈ వంతెన పునర్నిర్మాణ పనుల కోసం రూ.5.95 కోట్లను మంజూరు చేసింది. ఆదివారం రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ పనులను ప్రారంభిస్తూ త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. నాయకులు పరమేశు, భాస్కరరావు, పీఆర్ ప్రాజెక్ట్స్ డీఈ శర్మ, ఏఈ శంకర్రావు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ పత్రికావ్యవస్థతోనే సాధ్యం

రంపచోడవరం (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో పారదర్శక పాలన పరిరక్షణ బాధ్యత పాత్రికేయ సమాజంతోనే సాధ్యమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం ఆర్ పి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా జర్నలిస్టుల తొలి మహాసభను జిల్లా నాయకత్వం అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు పాత్రికేయ యూనియన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యల పరిష్కార వారధిగా ఉండే బాధ్యతాయుతమైన నిర్వహణ చేసే వ్యవస్థే పాత్రికేయ రంగం అన్నారు. ఒక వైపు ప్రజా సమస్యల కోసం మరో వైపు ప్రభుత్వ శాఖల కార్యనిర్వహణ పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సక్రమంగా పరిపాలన సాగించేందుకు దోహద పడే కోణంలో విలేఖరులు పాత్ర అత్యంత కీలకమన్నారు. మెరుగైన సమాజం కోసం పాటుపడే పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం సంబధిత ఉన్నతాధికారుల తోనూ, ప్రభుత్వం దృష్టిలో పెట్టి న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఏఐ హబ్‌గా విశాఖపట్టణం

## వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడి



విశాఖపట్నం (చైతన్యరథం): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందితే.. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) చైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. ఆదివారం విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాకతో వేలాది ఉపాధి అవకాశాలకు తెర తీస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో యువత అంతా పండగ చేసుకుంటుందన్నారు. దీంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచపటంలో విశాఖపట్నం మేరిసెలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గతంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర.. ఈ ఉపాధితో ఉత్తమ ప్రాంతంగా రూపాంతరం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. భోగాపురం అనుసంధాన రహదారులు జులై నాటికి అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. తర్లువాడకు అనుసంధాన రహదారులు సిద్ధం చేశామన్నారు. అనకాపల్లిలో ఆర్సీలార్ మిట్టల్, రెన్యూ సంస్థల రాకతో రాంబిల్లి, భోగాపురం అనుసంధానించే రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధమైందని ప్రణవ్ గోపాల్ చెప్పారు. గత ఐదేళ్లలో ఒక్క రహదారి కోసం కనీసం మట్టి వేసిన పాపాన పోలేదంటూ గత వైసీపీ ప్రభుత్వంపై ప్రణవ్ గోపాల్ నిప్పులు చెరిగారు.

# వానపల్లికి ఘనంగా నివాళులు

విశాఖపట్టణం (చైతన్యరథం): జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు వానపల్లి రవికుమార్ 5 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు మన రవికుమార్ గారు కుటుంబ సభ్యులు వానపల్లి అభిమానులు టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు బాలయ్య అభిమానులు కూటమి నాయకులు ఘన నివాళి అర్పించు అర్పించారు పట్టాభి మాట్లాడుతూ రవికుమార్ చేసిన స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు ఎన్నెన్నో చేశారని కొనియాడారు ఆయన మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టం అని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి కోరాడ రాజబాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, బైరెడ్డి పోతన రెడ్డి, కోట నరేష్, వానపల్లి సత్య, పప్పు శ్రీనివాసరావు, ఏడుకొండలు, బత్తిన నవీన్,రాజు, నాని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,



## విశాఖ తీరానికి గూగల్ మెరుపులు




విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో ఈ తూర్పు కోస్తా తీర నగరానికి విశ్వఖ్యాతి లభించినట్లు అయింది. అంతర్జాతీయ టెక్ మ్యాప్‌లో విశాఖపట్నం చోటు సంపాదించింది. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపనకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 28వ తేదీన ఈ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఒక గిగా వాట్ సామర్థ్యంతో ఈ గూగుల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో వివిధ సంస్థలు ఏర్పాటు చేసేందుకు ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన టెక్ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతేడాది నవంబర్‌లో విశాఖ వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వెల్లువెత్తిన విషయం విదితమే. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా చర్యలు చేపడుతోంది.

# వైద్య రంగానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం

**మెడికల్ క్యాంపు ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు**



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేయడంతో ముఖ్యమంత్రి వైద్య రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత చూసి ప్రతి నియోజకవర్గంలో నాయకులు మెడికల్ క్యాంపులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 31 డివిజన్ రామకృష్ణాపురం ఫ్లైఓవర్ దగ్గర ఉన్న రామరాజు కన్వెన్షన్ నందు ఏపీ(దీూజబౌా) బోర్డు చైర్మన్ గొట్టుముక్కల ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ జనరల్ సర్జన్ గైనకాలజిస్ట్ ఆర్థోపెటిక్ జనరల్ ఫిజీషియన్ కంటి చికిత్సలు మరియు ఉచిత మందులను కూడా అందించారుఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని వైద్య రంగానికి ముఖ్యమంత్రి ఎనలేని సేవలందిస్తున్నారని తెలియజేశారు ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని తెలియజేశారు పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కూటమి ప్రభుత్వంలో చక్కగా అందుతున్నట్లు తెలియజేశారు ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని నాయకులు కిందిస్థాయి వరకు తీసుకువచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించే హాస్పిటల్స్ అవసరం ఉందని ఆ దిశగా ప్రభుత్వం ప్రవేట్ రంగం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ మెడికల్ క్యాంపులు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని ఇలాంటి కార్యక్రమాలు మరింతగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు నాగవంశం చైర్మన్ ఎర్రబోతు రమణారావు సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చరణ్ సాయి యాదవ్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యానికి పెద్దపీట

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడి**



గుడివాడ (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఈ దిశగా ఏపీతోపాటుగా దేశవ్యాప్తంగా ఆయుష్ వైద్య విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ కింద హోమియోపతి వెల్నెస్ కిట్ల పంపిణీ కార్యక్రమం గుడివాడ 15వ వార్డు గుడ్‌మెన్ పేటలో జరిగింది. ఈ సందర్భంగా హోమియో వైద్యులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము 100మందికి వెల్నెస్ కిట్లు పంపిణీ చేశారు.ముందుగా ఎమ్మెల్యే రాము వెల్నెస్ కిట్లను పరిశీలించారు. అనంతరం కిట్లలో ఉన్న హోమియోపతి మందుల వినియోగం, వాటి పనితీరుపై కిట్లు తీసుకున్న ప్రతి ఒక్కరికి వైద్యులు ప్రత్యేక అవగాహన కల్పించారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ షెడ్యూల్డ్ క్యాస్ట్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం ప్రవేశపెట్టిన ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మన గుడివాడ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా లక్ష్యమని, ఈ మేరకు కృషి చేస్తున్నామన్నారు. తొలివిడతగా నేడు గుడ్ మెన్ పేటలో పంపిణీ జరిగిందని త్వరలో ఇతర ప్రాంతాల్లో కూడా, పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ వెల్నెస్ కిట్లలో ప్రజల ఆరోగ్యానికి అవసరమయ్యె ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని రక్తహీనత, కీళ్ల నొప్పులు, అజీర్తితో పాటుగా సాధారణ జబ్బులకు సంబంధించిన హోమియో మందులు, హోమియో ఉత్పత్తి చేసిన నొప్పులకు సంబంధించిన ఆయిల్ ప్యాకెట్లు, జుట్టు సంరక్షణ షాంపు ప్యాకెట్లు ఈ కిట్లలో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, హోమియో రీసెర్చ్ సెంటర్ వైద్యులు రవికుమార్, శివప్రసాద్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పండ్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్, వేసపోగు ఇమ్మానుయేలు, వార్డు నాయకులు, హోమియో జూనియర్ వైద్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సాంస్కృతిక పరిరక్షణకు కళలు దోహదం

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

చిలకలూరిపేట (చైతన్యరథం): సాంస్కృతిక పరిరక్షణతో పాటు, సామాజిక ఐక్యతకు కళలు దోహదపడతాయని, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా తమ అభిరుచిని ప్రదర్శించే కళాకారులు రాష్ట్రంలో ఉండటం నిజంగా ప్రజల అదృష్టమని శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శ్రీ త్రికోటేశ్వరస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో చంద్ర , ప్రమీల నల్లపాటి కళాపరిషత్ నేతృత్వంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి నాటిక పోటీలకు ప్రత్తిపాటి ప్రత్యేక అతిథిగా హాజయ్యారు. సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎమ్మెల్యే చందలవాడ అరవింద్ బాబుతో కలిసి కళాకారులకు బహుమతులు అందచేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. కళలకు ప్రోత్సాహం.. కళాకారులకు గౌరవం, గుర్తింపు లభించింది టీడీపీ హయాంలోనే అన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, గొప్ప కళాకారుడు, తిరుగులేని మహా నటుడు స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కళలు, నాటికలను ప్రోత్సహిస్తుందని, కళాకారులను అమితంగా గౌరవిస్తూ, తగిన గుర్తింపు నిచ్చిందని ప్రత్తిపాటి చెప్పారు. కళాకారుల్ని సత్కరించడం, వారికి ఆర్థికంగా చేయూత నందించడంతో పాటు, కళల ప్రదర్శనకు అవసరమైన మౌలిక వసతులు, కళా వేదికలు, సాంస్కృతిక కేంద్రాల ఏర్పాటుకు తెలుగుదేశం ఎంతో కృషి చేసిందన్నారు. కళలు, నాటికలతో సమాజాన్ని చైతన్యం చేస్తున్న కళాకారులకు ప్రజలు గౌరవించాలన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ చైర్మన్ షేక్ కరీముల్లా, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ పలువురు పాల్గొన్నారు.



## చిన్నారి దేవ అన్సిక కుటుంబ సభ్యులకు పరామర్శ

**ఆర్థిక సాయం అందించిన గద్దె క్రాంతి కుమార్**

విజయవాడ (చైతన్యరథం): పడమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆర్టీసీ బస్ డీ కొట్టగా కిందపడి తలకు గాయం కావడంతో ప్రాణాలు కోల్పోయిన రెండేళ్ల పాప వలపర్ల దేవ అన్సిక భౌతికకాయానికి ఆదివారం ఉదయం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం జరుగుతున్న నేపథ్యంలో టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్ అక్కడకు చేరుకుని చిన్నారి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. వలపర్ల దేవ అన్సిక జ్వరంతో ఆసుపత్రిలో నాలుగు రోజుల నుంచి చికిత్స పొందుతుందని, జ్వరం తగ్గడంతో శనివారం హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ చేసుకుని ఇంటికి తీసుకువస్తుండగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఈ ఘటన జరిగినట్లు పాప తల్లిదండ్రులు గద్దె క్రాంతికుమార్‌కు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ చిన్నారి తల్లికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భౌతిక ఖాయం గుంటూరు తరలింపు నిమిత్తం అధికారులతో మాట్లాడి ఉచితంగా అంబులెన్స్ ఏర్పాటు చేయించారు. గద్దె క్రాంతి కుమార్‌తో పాటు కర్ణా రమేష్, రాధారపు యల్లబాబు, భవ్య కుమార్, కెళ్ళ రమేష్ తదితరులు ఉన్నారు.




భీమవరం అడ్డవంతెన వద్దరాజ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ను భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి తోట సీతారామలక్ష్మితో కలిసి ప్రారంభించిన ఏపిఐఐసి చైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యులు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, ఉండి మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజు తదితరులు

# రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

## అధికారులకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం



నంద్యాల (చైతన్యరథం): నంద్యాల పట్టణంలోని శ్రీనివాస్ సెంటర్ టు సంజీవనగర్ గేట్ వరకు జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఒకటైన శ్రీనివాస్ సెంటర్ టు సంజీవనగర్ గేట్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను అత్యంత నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులను ముగించాలని తెలిపారు. నిర్మాణ సమయంలో దుమ్ము, ట్రాఫిక్ మళ్లింపు వంటి విషయాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారులు బాధ్యతగా పని చేయాలి

## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపు

పెనమలూరు (చైతన్యరథం): నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీ, మున్సిపల్ ముఖ్య పరిపాలనాధికారులు, మండల పరిషత్ అధికారులు, ప్రత్యేక అధికారులతో పోరంకి ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక అధికారులు పంచాయతీ అధికారులు సిబ్బంది ప్రజల అవసరాలకు తగ్గట్లుగా నిధుల వెసులుబాటు ఖర్చులు పారదర్శకత ఉండాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగుకాల్వల పారుదల సంబంధించిన అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంచాయతీ పరిధిలో ప్రస్తుతం ఉన్న ఇంటి పన్నులు, నీటి పన్ను, వ్యాపార సముదాయాల ద్వారా పన్నులు వసూలు విషయాలలో నిక్కచ్చిగా ఉంటూ ఆదాయ వనరులు సమకూర్చుకోవడం ద్వారా ప్రజలకు సేవ చేసేలా కృషి చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకుల ఆవశ్యకత,పైప్ లైన్ల నూతన ఏర్పాట్లు, మురుగుకాలువలు ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించారు. నిధుల ద్వారా ప్రత్యేక దృష్టితో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే సిబ్బందికి సూచించారు. హసీల్దార్లు,పంచాయతీరాజ్ ఇంజనీర్, ఇరిగేషన్ కూటమి నేతల భాగస్వామ్యంతో ప్రజా సేవలో పూర్తి బాధ్యత కలిగి ఉండాలన్నారు.

## సీఎం చంద్రబాబుతో మాజీఎమ్మెల్సీ వైసీబీ రాజేంద్రప్రసాద్ భేటీ

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నూతనంగా ప్రకటించిన కమిటీలలో జాతీయ ఉపాధ్యక్షునీగా నియమించినందుకు అమరావతి లో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి, పార్టీ పటిష్టత, భవిష్యత్ పార్టీ కార్యక్రమాలు గూర్చి చర్చించిన మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కోటి పైన సభ్యత్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పైన ఉందని నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారని, అదేవిధంగా పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణను, ప్రజల్లోకి తీసుకువెళ్లి,యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసే విధంగా చూసుకోవాలన్నారని చెప్పారు.



# జగన్ పాలనలో దారుణాలపై వైసీపీ గీత కులాల నేతల నోళ్లెందుకు పెగల్లేదు

## శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సూటి ప్రశ్న, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై సీఎం చంద్రబాబు చిత్రపటానికి మంత్రి, ప్రముఖులతో కలిసి పాలాభిషేకం







విజయవాడ (చైతన్యరథం): శెట్టిబలిజ జాతికి నామకరణం చేసిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి పేరును కూడా వైసీపీ శెట్టిబలిజ నాయకులు స్మరించలేదని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకులు, సేవామూర్తి కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేందుకు జీవో 629 జారీ చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విజయవాడలోని బెంజ్ సర్కిల్ సమీపంలోని జ్యోతి కన్వెన్షన్ హాల్‌లో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షత వహించగా, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శెట్టిబలిజ జాతి తరపున పాలాభిషేకం నిర్వహించి, జీవో ద్వారా జాతి ఆత్మగౌరవాన్ని గుర్తించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో శ్రీ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో శెట్టిబలిజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా జాతి మనోభావాలను గుర్తించి మాట ఇవ్వడమే కాకుండా, అధికారంలోకి రాగానే నిలబెట్టుకున్నారన్నారని కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి యావత్తు గర్వించదగ్గ సేవలందించిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి వల్లే ఈనాడు సంఘంలో శెట్టిబలిజలు గుర్తింపు పొందారన్నారు. విజయవాడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభకు తెలంగాణ రాష్ట్రం నుండి గొప్ప మనసుతో సంఘీభావం తెలియ చేసేందుకు విచ్చేసిన హైదరాబాద్ శెట్టిబలిజ సంఘం వారిని అభినందించారు. ఆది నుండి తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సంక్షేమం కోసం పాటుపడిందన్నారు. కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడానికి జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు శెట్టిబలిజ జాతి ఉన్నంతకాలం సువర్ణ అక్షరాలతో లెక్కించబడుతుందన్నారు. జగన్ పాలనలో బీసీలను మరి ముఖ్యంగా గీత కులాలను ఓటు బ్యాంకుగా చూసి వాడుకున్నారని ధ్వజమెత్తారు. గీత కుటుంబానికి చెందిన 16 ఏళ్ల యువకుడు తన సోదరిని ఏడిపించిన అల్లరి మూకలను ప్రశ్నించినందుకు సజీవ దహనం చేస్తే వైసీపీ నాయకులు జగన్ భజనలో నిమగ్నమయ్యారే గాని బాధిత కుటుంబానికి న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని కూల్చి అవమానించిన నీచమైన చరిత్రకు వెసీపీ నాయకుల కేరాఫ్ అడ్రస్ అన్నారు. మితిమీరిన పదజాలంతో మహిళలను సోషల్ మీడియా వేదికలపై తూలనాడిన విష సంస్కృతికి జగన్ ఆజ్యం పోసారన్నారు.

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శెట్టిబలిజలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించి, 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే గీత కులాలు రాజకీయంగాను ఆర్థికంగాను బలపడ్డాయన్నారు. రాజధాని ప్రాంతంలో శెట్టిబలిజ సంఘం కార్యాలయం కోసం బీసీ సంఘం నాయకులు కుడిపూడి సత్తిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల శెట్టిబలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నిజాలు ఉంటే నిర్భయంగా రాయండి తప్పులు ఉంటే సరిదిద్దుకొంటా

# అవాకులు చవాకులు పేలితే ఊరుకోం

### వైసీపీ నేతలపై పురపాలక మంత్రి నారాయణ ఫైర్



నెల్లూరు (చైతన్యరథం): అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్న వైఎస్సార్సీపీ అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు .ప్రతిపక్షం ఎన్ని కుట్రలు పన్నినా అభివృద్ధిని అడ్డుకోలేదని స్పష్టం చేసారు. ఆదివారం నగరంలోని మూడవ డివిజన్ లో పర్యటించిన మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.అభివృద్ధిపై వైఎస్సార్సీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు.ఎండ తీవ్రతను 2 డిగ్రీలు తగ్గించేందుకు ప్రతి 5 మీటర్లకు ఒక చెట్టు నాటాలని సంకల్పించాననన్నారు.ఇందుకోసం కార్పొరేషన్ నుంచి ఒక్క పైసా ఖర్చు చేయకుండా దాతల ద్వారా నిధులు సేకరించామని స్పష్టం చేశారు. కేవలం చెట్ల కోసమే ఒక దాత 2 కోట్లు ఇచ్చారని,చెట్లు, ట్రీ గార్డులు కూడా తన స్నేహితులే అందజేస్తున్నారని తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న తన మిత్రుల సహాయం అడుగుతున్నది తన ఇంటి కోసం కాదని ,తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిటీ అభివృద్ధి కోసమేనని పేర్కొన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ వీఆర్ హై స్కూల్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదితే దానిపైనా విమర్శలు చేయటం సబబు కాదన్నారు .విఆర్సీ లో విద్యార్థులకు మధ్యాహ్నభోజన పధకం ప్రభుత్వం అమలు చేస్తుంటే , ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ నారాయణ గ్రూప్స్ ద్వారా ఉచితంగా ఇస్తున్నామని వెల్లడించారు. వీఆర్సీకి నారాయణ విద్యాసంస్థలనుంచే తొలుత పదిబస్సులు కేటాయించటం జరిగిందని,వాటి నిర్వహణ ఖర్చుకూడా తన పిల్లలే భరిస్తున్నారన్నారు .సీఎస్సార్ ఫండ్స్ ద్వారా యూనియన్ బ్యాంకు ఇచ్చిన నాలుగు బస్సుల నిర్వహణకు నెలకు 67 వేల రూపాయలు ,మిగిలిన ఆరు బస్సులకు నెలకు లక్షా పదిహేను వేల నిర్వహణ ఖర్చు నారాయణా విద్యాసమస్తే బరిస్తోందని గుర్తుచేశారు .సీఎస్సార్ ఫండ్ తో పాటు ఆదాయంలో కొంత పేదలకు కేటాయించమని తానా పిల్లలకు చెప్పానన్నారు .పేదరికం వల్ల తాను నడిచి బడికి వెళ్ళేవాడినని తెలిపారు .పేద విద్యార్థుల కష్టాలు తెలిసిన వాడిగా 5 కోట్ల సొంత నిధులతో 7900 సైకిళ్లను పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు .ఇవన్నీ ఇప్పటివరకూ చెప్పుకోలేదన్నారు .నిరుపేద పిల్లలకోసం ప్రభుత్వ స్కూల్స్ ని బాగు చేస్తుంటే ఓర్వ లేక అడ్డు తగలటం అవాకులు చెవాకులు పేలటం ఆవేదన కలిగిస్తోందన్నారు .నేను తప్పు చేయను ,చేయాల్సిన అవసరం నాకు లేదని ,విమర్శకులకు సమాధాధానం చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదన్నారు .తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు వాస్తవాలు తెలియాలి కాబట్టే చెబుతున్నానన్నారు .ఎవరెన్ని కుట్రలు చేసినా అభివ్రుద్దే అజెండాగా ముందుకు సాగుతానని స్పష్టం చేసారు. రాజకీయాల్లో అంతర్గత ఆధిపత్య పోరు సహజమే అన్నారు .దాన్ని బూతద్దంలో చూడవద్దని హితవు పలికారు.వ్యక్తిగతంగా వ్యక్తులను టార్గెట్ చేస్తూ మీడియా ,సోషల్ మీడియా కధనాలు ఇవ్వటం బాధాకరమన్నారు .నిజాలు ఉంటే నిర్భయంగా ఇవ్వండి తప్పులు ఉంటే సరిదిద్దుకుంటామని అన్నారు .ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడి మోసపోవద్దన్నారు .కాస్త ఓపిక పడితే పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ నందన్,మేయర్ సుజాత అశోక్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి,ఝుస్త్రుతీు పార్టీ అధ్యక్షులు మామిడాల మధు,శ్రీకాళహస్తి పాలకమండలి సభ్యురాలు కొమ్మరి విజయమ్మ,డివిజన్ కో బీఎల్సీ జాన్సీ, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల స్మారక స్తూపం, జాతీయ జెండా ఆవిష్కరణ

### కార్యక్రమంలో పాల్గొన్న వక్ఫ్‌బోర్డు, నుడా ఛైర్మన్లు, నెల్లూరు కార్పొరేషన్ మేయర్



నెల్లూరు(చైతన్యరథం): నగరంలోని ఆజాద్ సెంటర్లో అమరవీరుల స్మారక స్తూపం, జాతీయ జెండాను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, మహానుభావులు దేశం కోసం భావితరాల కోసం వారి జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. స్వామి వివేకానంద ప్రజలను చైతన్యపరిచారని అభివర్ణించారు. మహానుభావులు శిక్షలు ఉంటాయని తెలిసి కూడా ముందుకు వచ్చి దేశానికి సేవ చేశారని కొనియాడారు. ఇది త్యాగ ఫలితాలు మనం అనుభవిస్తున్నామని వీరి త్యాగాల రుణం తీసుకోవాలంటే మన జీవితం సరిపోదు అని అన్నారు. వీరి త్యాగాలని స్మరించుకోవాల్సిన క్రమశిక్షణను పాటించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని అన్నారు. నేటి సమాజంలో బ్రిటిష్ వారు లేరు అనుకోవద్దని నిరక్షరాక్షత వివక్షత లంచగొండితనం ఉన్నాయని వాటి మీద అందరం కలిసి పోరాడుదాం అని పిలుపునిచ్చారు. నేడు జనగణమన పడుతుంటే ఒక ప్రత్యేక అనుభవం వచ్చిందని వెంట్రుకలు నిక్కబడుచుకున్నాయని అన్నారు. ఈ సెంటర్లో మరోసారి కుల మతాల పేరుతో మతకలహాలు గొడవలు సృష్టించడం మంచిది కాదని అందరం కలిసి సమాజంలో మార్పు తేవాలని శక్తి లేని దేశం ఎక్కడ ఉంది అంటే ఆధార్ సెంటర్లో ఉందన్న పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహనీయుల స్థూపాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. కులమతాలు వేరైనా మనం భారతీయులమని గుర్తించుకోవాలన్నారు. మనం పీల్చేగాలి తాగే నీరు తిరిగే ఊరు మనవి కావని అవన్నీ నేడు మనకు సొంతమయ్యాయి అంటే ఆనాటి మహానుభావుల కృషి అని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు కోటమరెడ్డి రామిరెడ్డి మనవడిగా నన్ను సన్మానించిన రోజు ఎంతో సంతోషించానని స్వతంత్ర పోరాటంలో నా రక్తం కూడా ఉందని ఆనందపడ్డానని అన్నారు. ఈ సందర్భంగా మేయర్ సుజాత మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, స్వాతంత్ర సమరయోధుల్ని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వివాదాలు లేకుండా అందరి ఆమోదయోగ్యంతో కార్యక్రమాన్ని పూర్తిచేసిన అబ్దుల్లా చేసిన మనస్పూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, చరిత్రకారులు సయ్యద్ నజీర్, కాళిదాసు పురుషోత్తంలు పాల్గొన్నారు.

## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు

### ఆహ్వానించిన ఎమ్మెల్యే కురుగొండ్ల, ఆలయకమిటీ సభ్యులు

నెల్లూరు (చైతన్యరథం): పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి ఆహ్వానించారు. ఈనెల 27 నుంచి మే 3వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలకు సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆహ్వాన



# విశాఖలో గూగుల్ డేటా సెంటర్ గేమ్ ఛేంజర్

### డేటా సెంటర్ తో 1.88 లక్షల ఉద్యోగావకాశాలు, రేపు విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, ఇది డిజిటల్ యుగానికి నాంది సీఎం చంద్రబాబు విజనరీకి నిదర్శనం, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, (చైతన్యరథం): విశాఖలో ఈ నెల 28న శంకుస్థాపన జరగనున్న గూగుల్ డేటా సెంటర్ గేమ్ ఛేంజర్ గా మారబోతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలకు స్వర్గధామంగా మారిందని చెప్పారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బడా కంపెనీలు క్యూ కట్టాయంటే సీఎం చంద్రబాబు నాయుడుపై నమ్మకం, అనుభవమే కారణమని తెలిపారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా 1.88 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉద్యోగాల వేటలో యువతకు దొరికిన గమ్యస్థానం విశాఖ అని తెలిపారు. ఇప్పుడు విశాఖ తీరంలో మరో స్వర్ణ యుగం రాబోతోందని, రాబోయే భవిష్యత్తు మొత్తం ఏఐతో



ముడిపడి ఉందని అన్నారు. గూగుల్ డేటా సెంటర్‌తో కేవలం సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు మాత్రమే కాదు.. డేటా సైంటిస్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) నిపుణులు, విద్యుత్, నెట్ వర్కింగ్ వ్యవస్థల నిర్వహణకు అవసరమైన హార్డ్ వేర్ నిపుణులూ ఇలా ఎన్నో ఉద్యోగాలు రాబోతున్నాయి. డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ ప్రకటించాక రిలయన్స్, బ్రూక్ఫీల్డ్ సంస్థలు కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు. భవిష్యత్తులో ఐటీ, ఏఐ, క్లౌడ్, సెమీకండక్టర్ కంపెనీలు అనేకం విశాఖకు క్యూ కట్టేందుకు గూగుల్ డేటా సెంటర్ దోహదం కాబోతోందన్నారు. 2019కి ముందే టీడీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో రూ.70 వేల కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటుకు అదానీ సంస్థ సిద్ధమైందని గుర్తు చేశారు. 2019లో కాపులుప్పాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనతో రాష్ట్రం నుంచి అనేక పరిశ్రమలు తరలిపోయాయని, ఇది జగన్ విధ్వంసానికి నిదర్శనమని చెప్పారు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని, పిల్లల భవిష్యత్తుకు దారులు పడ్డాయని అన్నారు.

# బాధితులకు అండగా ఉంటా!

## మృతుడి భార్యకు రూ. లక్ష సొంతంగా సాయం చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు






మడకశిర చైతన్యరథం):నియోజకవర్గంలోని గుడిబండ మండలం, మందలపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు విజయ భాస్కర్ ఆకస్మికంగా మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న ఎం.ఎస్.రాజు బాధిత కుటుంబాన్ని ఈరోజు పరామర్శించారు. తీవ్రజ్వరం, అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే రాజు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతో ఈమేరకు మందలపల్లి చేరుకుని, బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. విజయ భాస్కర్ మృతికి గల కారణాలు త్వరలోనే బయటకు వస్తాయని, ఇది హత్య అని తేలితే ముద్దాయిలు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని విజయ భాస్కర్ కుటుంబానికి తెలిపారు. గత 25 సంవత్సరాలుగా దళిత సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేసిన తన నియోజకవర్గంలో దళితుడికి అన్యాయం జరిగితే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని....తానేంటో చూపిస్తానని అన్నారు. బాధిత కుటుంబాన్ని తనతోపాటు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లి, సందేహాలు, అనుమానాలు నివృత్తి చేయించారు. విజయ భాస్కర్ కుటుంబానికి అవసరమైన న్యాయాన్ని చేయాలని బాధిత కుటుంబం ముందే ఎస్పీని కోరారు. విజయ భాస్కర్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థికసాయం అందించారు. ప్రభుత్వం, నేను ఎప్పుడూ అండగా ఉంటామని ధైర్యం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భరోసా ఇచ్చారు.



# వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు

## పాల్గొన్న మంత్రి సవిత

పెనుకొండ (చైతన్యరథం): వాసవీ మాత జయంతి సందర్భంగా పెనుకొండలోని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. కులస్తులు మంత్రి సవిత కి ఘన స్వాగతం పలికి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే అమ్మవారి రథోత్సవం సందర్భంగా రథాన్ని మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వాసవీ మాత ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు నందమూరి అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ది ఎకనామిక్ టైమ్స్ బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న సందర్భంగా నందమూరి రామకృష్ణ హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మీ దూరదృష్టి నాయకత్వం, ఆర్థిక వృద్ధిపట్ల మీ నిబద్ధత ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతిశీలంగా, పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా మార్చేందుకు మీరు చేసిన నిరంతర కృషికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కృషితో పట్టుదలతో అగ్రస్థానంలో నడిపిస్తున్న మీరు మరింత విజయాలు సాధించి మరెన్నో శిఖరాలకు ఎదిగి మన దేశం అత్యున్నత స్థానాన్ని సాధించాలని ఆకాంక్షించారు.



# సీఎం చంద్రబాబు పాలనలో సంపూర్ణంగా సంక్షేమాభివృద్ధి

## తిరుపతి పార్లమెంటు టీడీపీ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి





తిరుపతి (చైతన్యరథం): పార్లమెంటు కమిటీ ప్రమాణస్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరగడం సంతోషకరమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరుతో పాటు తిరుపతి పార్లమెంటు కమిటీతోనూ ప్రమాణస్వీకారం చేయించే అవకాశం తనకే దక్కిందన్నారు. రెండు సార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన పనబాక లక్ష్మి టీడీపీ పార్లమెంటు బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమన్నారు. ఎంతో ఉత్సాహవంతుడైన డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. వైపీపీ రాక్షస పాలనతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకునని విలవవిల్లాడిందన్నారు. అన్నింటిని అధిగమించి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందన్నారు. అప్పట్లో సామాన్య ప్రజలతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు కూడా నిద్రలేని రాత్రులు అనుభవించారున్నారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఆనేక కుటుంబాలతో రాజకీయ పోరాటాలు నడిపానని అయినా తనపై ఎవరూ కేసులు బనాయించలేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మాత్రం 18 అక్రమ కేసులు బనాయించారన్నారు. అర్థరాత్రులు కూడా పోలీస్ స్టేషన్‌లో గడిపిన రోజులున్నాయని గుర్తు చేసుకున్నారు. 50 మందికి కార్యకర్తలు అక్రమ కేసులతో రిమాండ్ అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 100 మంది బెయిల్ వచ్చే వరకూ నెలల తరబడి అజ్ఞత వాసం గడిపారని ఆస్తులు కోల్పోయారని భూములు వివాదంలో చిక్కుకున్నాయని, అయినా జంకకుండా పార్టీ కోసం నిలబడ్డారన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన రాజ్యాంగ హక్కులు జగన్మోహన్ రెడ్డి పాలనలో లేకుండా పోయాయన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ వంటి కీలక శాఖలు మూతపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలందరూ ప్రశాంతంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ పూర్వ వైభవం సంతరించుకుంటున్నాయన్నారు. ఒక్క అబద్ధం కూడా చెప్పనవసరం లేదు..ప్రజలకు చేస్తున్న మంచినే వారికి వివరిస్తే చాలు ప్రజా సమస్యలు, వాటి పరిష్కారా మార్గాలపైనా కార్యకర్తలు సంపూర్ణ అవగాహన కలిగివుండాలిరేపు 29వ తేదీన టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా యువ నాయకుడు నారా లోకేష్ బాబు బాధ్యతలు చేపట్టబోతున్నారు యువగళం పాదయాత్రతో నారా లోకేష్ బాబులోని పట్టుదల, కష్టపడే తత్వం, పోరాట పటిమ చూశాంసమాజంలో మనతో సమానంగా పుట్టిన గిరిజన బిడ్డలు అత్యంత దయనీయ పరిస్థితులు అనుభవిస్తున్నారు నిరక్షరాస్యులు, అమాయకులు. సులభంగా మోసోయేవాళ్లు కూడా గిరిజనులే గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందిమా సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజన కాలనీలను పామాయిల్ కంపెనీలకు దత్తత ఇప్పించాం గిరిజన కాలనీలతో పాటు పంచాయతీల అభి వృద్ధికి సీఎస్ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుంటున్నాం గత ఆర్థిక సంవత్సరంలో రూ.49 కోట్ల సీఎస్ఆర్ నిధులను సాధించుకుని, వివిధ పనులు చేపట్టాం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ సీఎస్ఆర్ నిధుల వినియోగంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం యువనాయకుడు నారా లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతల స్వీకరణ శుభపరిణామం, తిరుపతి టీడీపీ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్లమెంటు కమిటీ ప్రమాణస్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరగడం సంతోషం నెల్లూరుతో పాటు తిరుపతి పార్లమెంటు కమిటీతోనూ ప్రమాణస్వీకారం చేయించే అవకాశం నాకే దక్కిందిరెండు సార్లు కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన పనబాక లక్ష్మి టీడీపీ పార్లమెంటు బాధ్యతలు చేపట్టడం శు భపరిణామం...ఎంతో ఉత్సాహవంతుడైన డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు వైపీపీ రాక్షస పాలనతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. అన్నింటిని అధిగమించి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందిఅప్పట్లో సామాన్య ప్రజలతో పాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు కూడా నిద్రలేని రాత్రులు అనుభవించారు నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఆనేక కుటుంబాలతో రాజకీయ పోరాటాలు నడిపాను ...అయినా నాపై ఎవరూ కేసులు బనాయించలేదు ఐదేళ్ల వైసీపీ పాలనలో మాత్రం 18 అక్రమ కేసులు బనాయించారు..అర్థరాత్రులు కూడా పోలీస్ స్టేషన్ లో గడిపిన రోజులున్నాయి 50 మందికి కార్యకర్తలు పైగా అక్రమ కేసులతో రిమాండ్ అనుభవించారు...సుమార్ 100 మంది బెయిల్ వచ్చే వరకూ నెలల తరబడి అజ్ఞత వాసం గడిపారు ఆస్తులు కోల్పోయారు...భూములు వివాదంలో చిక్కుకున్నాయి..అయినా జంకకుండా పార్టీ కోసం నిలబడ్డారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన రాజ్యాంగ హక్కులు జగన్మోహన్ రెడ్డి పాలనలో లేకుండా పోయాయి వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ వంటి కీలక శాఖలు మూతపడ్డాయి ఈ రోజు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలందరూ ప్రశాంతంగా ఉన్నారు...ప్రభుత్వ శాఖలన్నీ పూర్వ వైభవం సంతరించుకుంటున్నాయన్నారు. ఒక్క అబద్ధం కూడా చెప్పనవసరం లేదు..ప్రజలకు చేస్తున్న మంచినే వారికి వివరిస్తే చాలు ప్రజా సమస్యలు, వాటి పరిష్కారా మార్గాలపైనా కార్యకర్తలు సంపూర్ణ అవగాహన కలిగివుండాలన్నారు. 29వ తేదీన టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యువ నాయకుడు నారా లోకేష్ బాధ్యతలు చేపట్టబోతున్నారన్నారు. సమాజంలో మనతో సమానంగా పుట్టిన గిరిజన బిడ్డలు అత్యంత దయనీయ పరిస్థితులు అనుభవిస్తున్నారు నిరక్షరాస్యులు, అమాయకులు. సులభంగా మోసోయేవాళ్లు కూడా గిరిజనులే గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గిరిజన కాలనీలను పామాయిల్ కంపెనీలకు దత్తత ఇప్పించామన్నారు. గిరిజన కాలనీలతో పాటు పంచాయతీల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుంటున్నాం గత ఆర్థిక సంవత్సరంలో రూ.49 కోట్ల సీఎస్ఆర్ నిధులను సాధించుకుని, వివిధ పనులు చేపట్టాం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ సీఎస్ఆర్ నిధుల వినియోగంలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.

ప్రవాసాంధ్ర

చైతన్యరథం

# అమరావతిలో పెట్టుబడులకు ప్రవాసాంధ్రుల ఆసక్తి

- అభినందన సభలో ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం



వాషింగ్టన్ డీసీ: రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని నార్త్ అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రతేక ప్రతినిధి కోమటి జయరాం పిలుపునిచ్చారు. విద్య, వైద్య సేవలను పేద ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకు రావడానికి తమవంతు తోడ్పాటు అందించాలని కోరారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ మెట్రో వర్జీనియాలో కోమటి జయరాంను ప్రవాసాంధ్రులు ఘనంగా సత్కరించారు. ఈ అభినందన సభకు భాను మాగులూరి అధ్యక్షత వహించారు. ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధత కల్పించిన తర్వాత ఎన్ఆర్ఐలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తెస్తోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేష్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి పారిశ్రామిక రంగాన్ని పరుగులు తీయిస్తున్నారని ప్రశంసించారు.

**జయరాం కృషి మరువలేనిది**

అమెరికాలో తెలుగుజాతి ఐక్యత, అభివృద్ధి కోసం జయరాం కోమటి చేసిన కృషి మరువలేనిదని తానా అధ్యక్షులు నరేన్ కొడాలి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పాఠశాలల్లో సాంకేతిక విద్యను అందించడానికి డిజిటల్ లేబొరేటరీలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ తానా అధ్యక్షుడిగా,





ఎన్ఆర్ఐ టీడీపీ కో-ఆర్డినేటర్గా, ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జయరాం కోమటి అందించిన సేవలు మరువలేనివని అభినందించారు. అమెరికాలో ఉన్న తెలుగువారికి అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారంలో ఆయన భాగస్వామిగా నిలిచారని ప్రశంసించారు.

**ప్రవాసీయుల ప్రయోజనాలు కాపాడుతున్నారు**

యూఎస్ఎ బీజేపీ అధ్యక్షుడు అడపా ప్రసాద్ మాట్లాడుతూ అమెరికాలో భారతీయులు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారని, వారి ప్రయోజనాలు కాపాడడంలో జయరాం ముందు వరసలో నిలిచారని పేర్కొన్నారు. జనసేన పార్టీ ప్రతినిధులు విజయ్ గుడిసేవ, వేణు పులిగుజ్జు మాట్లాడుతూ కూటమి



ప్రభుత్వ మైత్రి, రాష్ట్ర ప్రగతి ఇక ముందూ కొనసాగాలని ఆకాంక్షించారు. జయరాం కోమటితో పాటు ప్రవాస సంఘాల పెద్దలకు టీడీపీ ప్రతినిధులు సుధీర్ కొమ్మి, యాష్ బొద్దులూరి, సాయి బొల్లినేని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవాస సంస్థ ఆటా ప్రతినిధులు కవిత చల్లా, జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షులు రవి అడుసుమిల్లి, సాయిసుధా పాలడుగు, సతీష్ చింత, సత్యనారాయణ మన్నె, త్రిలోక్ కంతేటి, కృష్ణప్రియ అడుసుమిల్లి, కంచర్ల కిషోర్, పద్మజ బేవర, నాగ్ నెల్లూరి, జానకి బోగినేని తదితర ప్రవాసాంధ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సిడ్నీలో సీబీఎన్ జన్మదిన వేడుకలు



సిడ్నీ (ఆస్ట్రేలియా): ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు సిడ్నీలోని క్వాకర్స్ హిల్ నైబర్ హుడ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా టీడీపీ అధ్యక్షుడు విజయ్ చెన్నుపాటి మాట్లాడుతూ ప్రపంచంలో ఈరోజు తెలుగువారు ఆత్మగౌరవంతో జీవించడం వెనుక చంద్రబాబు అవిశ్రాంత కృషి దాగి ఉందన్నారు. నాడు హైదరాబాద్ ఐటీ హబ్‌గా మార్చిన బాబు, నేడు ఏపీని క్వాంటం, ఏఐ హబ్‌గా మార్చేందుకు ఇప్పటికే పని ప్రారంభించారని పేర్కొన్నారు. ఆయన చేపట్టిన సంస్కరణలకు ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ గద్దె, మనోజ్ యడపల్లి, చంద్రబోస్ గద్దం, శ్రీనివాస్ పల్లపోతు, శ్యామ్ కోడూరి, అనిల్ సూరపనేని, రంజిత్ కావూరి, నవీన్ కొండబోలు, రవి కొడాలి, అజిత్ వీరపనేని, సుభాష్ నిమ్మగడ్డ, రఘు బలుసు, వందలాది మంది అభిమానులు పాల్గొన్నారు.

# ఐర్లాండ్‌లో ఉత్సాహంగా సంబరాలు



ఆడమ్స్ టౌన్ (ఐర్లాండ్): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఐర్లాండ్‌లోని ఆడమ్స్ టౌన్‌లో ఉత్సాహంగా నిర్వహించారు. ప్రవాసాంధ్ర టీడీపీ నాయకులు, కార్యకర్తలు కుటుంబసభ్యులతో సహా పెద్దఎత్తున హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు ఒకే లీడర్, ఒకే రాజధాని ఉంది.. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో అమరావతి నగరం ఇకపై శరవేగంగా అభివృద్ధి సాధించ గలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇక అమరావతి అజరామరం, ప్రపంచస్థాయి రాజధానిగా అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. చంద్రబాబు బ్రాండ్ వల్లే 22 నెలల్లో 21 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని తెలిపారు. ఆయన నాయకత్వమే ఏపీకి శ్రీరామరక్ష అన్నారు. సవాళ్లను అవకాశంగా మలుచుకుని సాధించిన విజయాలు నేటితరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# క్యాన్సర్ బాధిత కార్యకర్తకి ఎన్నారై టీడీపీ కువైట్ అండ

కువైట్: తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమాన్ని అయినా ఘనంగా నిర్వహిస్తూ తమకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు ఎన్నారై తెలుగు దేశం కువైట్ పార్టీ కార్యకర్తలు. అన్న ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు, యువ నాయకుడు లోకేష్, పెద్దాయన చంద్రబాబు, బాలయ్య బాబు జన్మదిన వేడుకలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏ కార్యక్రమం అయినా ఘనంగా నిర్వహిస్తూ కువైట్‌లో పార్టీని బలమైన శక్తిగా తయారు చేశారు. కేవలం కార్యక్రమాల నిర్వ హణలోనే కాకుండా కష్టాల్లో ఉన్న వారికి ఆదుకోవడంలో కూడా కువైట్ పార్టీ చొరవ చూపుతోంది. తెలంగాణ తెలుగు దేశం కార్యకర్త వి.శ్రీశైలం సోషల్ మీడియాలో ఎంతో ఉత్సాహంగా



ఉంటూ అన్నివిధాలా పార్టీకి సేవ చేస్తూ ఉంటా డు. అయితే దురదృష్టవశాత్తు కొద్దిరోజుల క్రితం ఆయన క్యాన్సర్ బారినపడటంతో అసలు కష్టాలు మొదలయ్యాయి. ఆర్థిక స్తోమత లేక సరైన వైద్యం చేయించుకోలేని విషయం ఎన్నారై తెలుగుదేశం కువైట్ దృష్టికి వచ్చింది. ఎన్నారై టీడీపీ గల్ఫ్ ఎంపవర్‌మెంట్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకరరావు, కువైట్ పార్టీ అధ్యక్షుడు మద్దిన ఈశ్వర్‌నాయుడు, వారి కార్యవర్గం చంద్రబాబు జన్మదినం సందర్భంగా శ్రీశైలం వైద్య ఖర్చులకు రూ. 1,21,900లు అందజేశారు.

**చాలా సంతోషంగా ఉంది**

ఈ సందర్భంగా కుదరవల్లి సుధాకరరావు మాట్లాడుతూ చంద్రబాబు జన్మదిన సందర్భంగా ఒక కార్యకర్త వైద్యానికి సాయపడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగస్వాములైన వారికి ధన్యవాదాలు తెలిపారు. త్వరగా కోలుకుని పార్టీకి సేవలందించాలని ఆకాక్షించారు. కువైట్ పార్టీ అధ్యక్షుడు మద్దిన ఈశ్వర్‌నాయుడు మాట్లాడుతూ శ్రీశైలం సోషల్ మీడియాలో ఉత్సాహంగా ఉంటారు.. ఇలాంటివారే పార్టీకి వెన్నెముఖ అన్నారు. ఈ సహాయంలో పాలు పంచుకున్న కుదరవల్లి సుధాకరరావు, రషీదా బేగం, బిల్లా రమేష్‌యాదవ్, కుసుమే కుటుంబ రావు, ఈదుపుగంటి దుర్గాప్రసాద్, షేక్ బాషా, సుబ్బారావు, వి.సి.సుబ్బారెడ్డి, కొల్లి ఆంజనేయులు, గాజులపల్లి సుబ్బారెడ్డి, మొహమ్మద్, లాస్య మొబైల్స్ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# టీఎంసీ అహకారం ముందే ముక్కలైంది



**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

బంగావ్: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి పూర్తి అనుకూల పవనాలు వీస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. తొలి విడత పోలింగ్‌లో భారీ ఓటింగ్‌తో టీఎంసీకి గట్టి దెబ్బ తగిలిందని, తుది విడత ముగిసేసరికి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పశ్చిమబెంగాల్‌లోని బంగావ్‌లో ఆదివారంనాడు జరిగిన భారీ ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'తొలి విడత పోలింగ్‌లో టీఎంసీ అహంకారం ముక్కలైంది. రెండో దశలో బీజేపీకి కీలక విజయం దక్కనుంది' అని చెప్పారు. టీఎంసీ హయాంలో చిన్నస్థాయి నేతలు, గూండాలు సైతం అధికారం తమదే అన్నట్టు వ్యవహరించడంతో పాలన గాడితప్పిందని, జవాబుదారీతనం లోపించిందని మోదీ విమర్శించారు. 'మా, మాటీ, మానుష్' నినాదంతో టీఎంసీ ఎంతో కాలం నమ్మించలేదని, ఈ మూడు విషయాల్లోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. తల్లులు అనేక బాధలకు గురయితే, భూములు దుర్వినియోగమయ్యాయని, ప్రజలు గత్యంతరం లేక వలసబాటలు పట్టారని విమర్శించారు. రైతుల సంక్షేమానికి బీజేపీ అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రైతులు, కూలీల ఆందోళనలను తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. ఆ కారణంగా గత 11 ఏళ్లపై బీజేపీ ప్రభుత్వం జనపనారకు కనీస మద్దతుధరను రెట్టింపు చేసిందని, గోధుమలు, బియ్యం ప్యాకింగ్ 100 శాతం జనపనార తో ఉండటం తప్పనిసరి చేశామని అన్నారు. అయితే జనపనార మిల్లులను టీఎంసీ సిండికేట్ అనుమతించడం లేదని, ఇక్కడి రైతుల సంక్షేమ కోసం టీఎంసీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'మార్పు తప్పనిసరి' అనేది మాత్రమే బెంగాల్ ఏకైక నినాదం కావాలని మోదీ పిలుపునిచ్చారు. కాగా, ఈనెల 29న మిగిలిన 142 స్థానాలకు రెండో దశ పోలింగ్ జరుగనుంది.

# పవన శక్తిలో భారత్ నాలుగో స్థానం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: పవన శక్తి విషయంలో భారత్ మరో మైలురాయిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో 56 గిగావాట్లకు పైగా పవన శక్తి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే 6 గిగావాట్ల పవన శక్తి అదనంగా ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించారు. పవన శక్తిలో భారత్ నాలుగో స్థానంలో ఉందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సౌర, పవన శక్తి ముఖ్యమని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్‌తో భవిష్యత్ భద్రంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమంలో పలు విషయాలపై ప్రధాని మోదీ ప్రసంగించారు. బుద్ధ పూర్ణిమ నేపథ్యంలో భారతీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. 'శాంతి మన లోపలే మొదలవుతుందని భగవాన్ బుద్ధుడు బోధించారు. తనను తాను జయించడమే అన్నిటికంటే గొప్ప విజయమని ఆయన మనకు తెలియజేశారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు, సంఘర్షణల మధ్య.. బుద్ధుని బోధనలు ఎంతో ముఖ్యమైనవిగా మారాయి. ప్రపంచం బుద్ధుని బోధనలను అనుసరించాలి' అని అన్నారు. జన గణన గురించి మోదీ మాట్లాడుతూ.. 'జన గణన కేవలం ప్రభుత్వ పని మాత్రమే కాదు. ఇది మనందరి బాధ్యత. జన గణనలో మీ భాగస్వామ్యం ఎంతో కీలకం. మీరు ఇచ్చే సమాచారం పూర్తిగా సురక్షితం, గోప్యంగా ఉంచబడుతుంది. జన గణన 2027ని విజయవంతం చేద్దాం' అని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. న్యూక్లియర్ సైంటిస్టుల గురించి మోదీ మాట్లాడుతూ 'మన న్యూక్లియర్ సైంటిస్టులు ఒక గొప్ప విజయం ద్వారా భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ 'క్రిటికాలిటీ'ని సాధించింది. ఇండియన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ కోసం కృషి చేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నా' అని ఆయన అన్నారు.

### కుకీ, నాగా తెగల మధ్య ఘర్షణలు..

# మణిపుర్‌లో మళ్లీ ఉద్రిక్తత!




ఇంఫాల్ (మణిపూర్): మణిపుర్ రాష్ట్రంలో మరోసారి హింస చెలరేగింది. శనివారం ఇంఫాల్‌లో మైతీ సామాజిక వర్గానికి చెందిన సమగ్రత సమన్వయ కమిటీ నిర్వహించిన పాదయాత్ర తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రెండు రోజులుగా కుకీ, నాగా తెగల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. మణిపుర్ ముఖ్యమంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ నివాసం వైపు వెళ్లేందుకు COCOMI కమిటీ పాదయాత్రగా బయలుదేరగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో నిరసనకారులు, పోలీసులకు మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం జరిగింది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు నిరసనకా రులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. గత రెండు రోజులుగా కుకీ, నాగా తెగల మధ్య చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అశాంతిని నిరసిస్తూ, శాంతిని కోరుతూ మైతీ కమిటీ ఈ పాదయాత్ర చేపట్టింది. హింస వ్యాపించకుండా ఉండేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం జరగకుండా అరికట్టడానికి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నె ట్ సేవలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే, ఇంఫాల్‌తో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరిం చి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

# రూ.95 కోట్ల మనీ ట్రయల్ బద్దలు

**- విదేశీ డెబిట్ కార్డులతో ఏటీఎంల నుంచి భారీగా నగదు లాగేసినట్టు గుర్తింపు**

**- ఓ స్వచ్ఛంద సంస్థ పేరు తెరపైకి**



భోపాల్: విదేశీ నిధులను చట్టాల కళ్లు కప్పి దేశంలోకి తీసుకు రావడానికి హ్యాండర్లు పెద్ద ఎత్తుగడే పన్నారు. విదేశాల్లో జారీ అయిన డెబిట్ కార్డులను వాడి మనదేశంలోని ఏటీఎంల నుంచి పెద్దఎత్తున నగదును లాగేశారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఈడీ అధికారులు దేశవ్యాప్తంగా ఆరు చోట్ల మెరుపు దాడులు జరిపి సుమారు రూ.95 కోట్ల విలువైన మనీ ట్రయల్ గుట్టును రట్టు చేశారు. ఈ క్రమంలో ఈడీ అధికారులనే నివ్వెరపరిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'ద తిమోతీ ఇనిషియేటివ్'(టీటీఐ) అనే స్వచ్ఛంద సంస్థ పేరు మనీ ట్రయల్‌లో తెరపైకి వచ్చింది. క్రైస్తవ ప్రచారం, చర్చిల నిర్మాణం ఆశయంగా పనిచేసే అంతర్జాతీయ సంస్థ ఇది. దీంతో పాటే మావోయిస్టుల ప్రమేయం గురించీ అనుమానాలు కలుగుతున్నాయి. ఈ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం.. మనదేశంలో ద్రవ్య నిబంధన లు కఠినంగా ఉంటాయి. విదేశాల నుంచి మనదేశంలోకి జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంటుంది. ఈ నిఘాను దాటుకుని విదేశీ నిధులను దేశంలోకి తీసుకురావడం కోసం ప్రత్యేక వ్యవస్థనే సృష్టించారు. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న బ్యాంకుకు చెందిన 25 విదేశీ బ్యాంకు డెబిట్ కార్డులు, రూ.40 లక్షల నగదును, కొన్ని డిజిటల్ పరికరాలను, అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను సోదాల్లో ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లోనే గత ఏడాది నవంబరు నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు రూ.6.5 కోట్ల విలువైన లావాదేవీలు నడిచి నట్టు గుర్తించారు. దీన్నిబట్టి ఈ వ్యవహారంలో మావోయిస్టుల పాత్ర ఉండొచ్చునని భావిస్తున్నారు. భారీగా డ్రాచేసిన నగదు 'టీటీఐ' మతమార్పిడి కార్యక్రమాల కోసం ఉపయోగించి ఉండొచ్చ ని అనుమానిస్తున్నారు. నిజానికి ఈ స్వచ్ఛంద సంస్థ ఫారెన్ కంట్రి బ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్ఏ) కింద నమోదు కాలేదు.

### ప్రెస్ డిన్నర్‌లో ట్రంప్‌పై దాడి..

## ఖండించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: అమెరికాలో యాన్యువల్ ప్రెస్ డిన్నర్ సందర్భంగా చోటుచేసుకున్న కాల్పులపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'వాషింగ్టన్ డీసీలోని ఓ హోటల్‌లో ఇటీవల జరిగిన భద్రతా పరమైన ప్రమాదం నుంచి అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ, ఉపాధ్యక్షుడు సురక్షితంగా బయటపడ్డారని తెలుసుకుని ఊరట చెందాను. వారు ఎప్పుడూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు. దాడిని ఖచ్చితంగా ఖండించాల్సిందే' అని రాసుకొచ్చారు.

## ఢిల్లీలో స్విస్ విమానానికి మంటలు



న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన విమాన ప్రమాదం కలకలం రేపింది. స్విస్ ఎయిర్‌కు చెందిన విమానం ఇంజిన్‌లో టేకాఫ్ సమయంలో లోపం తలెత్తి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీ నుంచి జ్యూరిక్‌కు వెళ్లాల్సిన ఈ విమానం టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఒక ఇంజిన్ పనిచేయకపోవడంతో మంటలు చెలరే గాయి. వెంటనే పైలట్లు టేకాఫ్‌ను నిలిపివేసి అత్యవసర చర్యలు ప్రారంభించారు. విమానంలో ఉన్న ప్రయాణికులను అత్యవసర స్లైడ్ల ద్వారా కిందకు దించారు. ఈ సమయంలో తెలెత్తిన గందరగోళంలో ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఎయిర్‌బస్ ఏ330 విమానంలో సుమారు 228 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం. అగ్ని ప్రమాదం సంభవించగానే సిబ్బంది చురుకుగా స్పందించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. 'భారతదేశ కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున 1 గంట దాటిన తర్వాత ప్రమాదం చోటు చేసుకుంది. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, ఇంజన్లలో ఒకదానిలో సమస్య తలెత్తింది. సిబ్బంది టేకాఫ్‌ను రద్దు చేసి, ముందు జాగ్రత్తగా విమానాన్ని ఖాళీ చేయించారు. ప్రస్తుతం ఆరుగురు ప్రయాణికులకు వైద్య సహాయం అందుతోంది. సిబ్బంది క్షేమంగా ఉన్నారు' అని స్విస్ ఎయిర్‌లైన్స్ ఓ ప్రకటనలో తెలిపింది.

## ఐసీయూల్లో సేవలపై కార్యాచరణ: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ఆస్పత్రుల్లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ) లేదా క్రిటికల్ కేర్ యూనిట్ (సీసీయూ) సేవలకు సంబంధించిన మార్గదర్శకాల అమలుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)లను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ ప్రణాళిక వాస్తవికంగా, ఆచరణాత్మకంగా ఉండాలని స్పష్టం చేసింది. 'ఇంటెన్సివ్ కేర్ సేవల నిర్వహణ–డెలివరీ మార్గదర్శకాలు' సిద్ధంగా ఉన్నాయని..వీటిపై సర్వత్రా ఏకాభిప్రాయం ఉందని.. ఐసీయూకి కనీస ప్రామాణికంగా దీనిని అమలు చేయవచ్చని పిటిషనర్ నివేదించగా.. ధర్మాసనం పై ఆదేశాలిచ్చింది. సదరు మార్గదర్శకాల ప్రతులను అన్ని రాష్ట్రాలు, యూటీలకు అందజేయాలని స్పష్టంచేసింది. తక్షణ చర్యగా అన్ని రాష్ట్రాలు/యూటీల ఆరోగ్య శాఖల అదనపు సీఎస్‌లు లేదా కార్యదర్శులు నిపుణులతో సమావేశం కావాలని.. ఆయా మార్గ దర్శకాల అమలుకు కార్యాచరణ రూపొందించాలని ఈ నెల 20న జారీచేసిన ఉత్తర్వుల్లో తెలిపింది. 'ఈ ప్రక్రియ తక్షణమే ప్రారంభం కావాలి. మేం ఉత్తర్వులిచ్చిన రోజు నుంచి వారంలోగా సమావేశం నిర్వహించాలి. సంబంధిత అదనపు సీఎస్‌లు/కార్యదర్శులు వ్యక్తి గతంగా తప్పనిసరిగా హాజరు కావాలి. చర్చల అనంతరం సిద్ధం చేసిన నివేదికను కేంద్ర ఆరోగ్య కార్యదర్శికి పంపాలి. తదుపరి విచారణ జరిగే మే 18 నాటికి తుది నివేదిక లేదా బ్లూప్రింట్‌ను కోర్టుకు సమర్పించాలి' అని ఆదేశించింది.

# హిల్టన్ హోటల్లో కాల్పులు



- **వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ ప్రోగ్రాంలో ఆగంతకుడి ఘాతుకం**
- **నా పదవి ప్రమాదాలతో చెలగాటమని ముందే తెలుసు: ట్రంప్**
- **బాల్‌రూం భద్రత ఆవశ్యకతను తెలియచేసే ఘట్టమిది..**
- **ఇరాన్ యుద్ధంతో దాడికి సంబంధం ఉందనుకోను..**
- **హోటల్లోనే ఆయుధాన్ని సిద్ధం చేశాడు: ప్రత్యక్ష సాక్షి**
- **ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు: ఘటనను ఖండించిన మోదీ**

అమెరికా శ్వేతసౌధం సమీపంలో కాల్పులు కలకలం రేపాయి. వాషింగ్టన్ హిల్టన్ హోటల్లో నిర్వహించిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. కాల్పుల ఘటన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియాతోపాటు ఉపాధ్యక్షుడు జేడీవాన్స్, రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియోను అక్కడినుంచి తరలించారు. ఘటనలో ఎవరికీ ఎలాంటి అపాయం జరగలేదన్నారు. సీక్రెట్ సర్వీస్, ఇతర భద్రత అధికారులు బ్యాంకెట్ హాల్లోకి ప్రవేశించడంతో వందలాది మంది అతిథులు ప్రాణభయంతో టేబుళ్ల కింద దాక్కున్నారు. ఐదునుంచి ఎనిమిది రౌండ్ల కాల్పుల శబ్దాలు వినిపించినట్టు అక్కడున్నవారు తెలిపారు. బ్యాంకెట్ హాల్ వెలుపల భద్రత కట్టుదిట్టం చేశారు.

వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల ఘటనపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. క్షణాల్లోనే ఎంతో వేగంగా, ధైర్యంగా ప్రతిస్పందించినట్టు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తిని పట్టుకున్నట్టు వెల్లడించారు. వెంటనే అక్కడినుంచి తనతోపాటు మెలానియా, జేడీవాన్స్, క్యాబినెట్ సభ్యులందరినీ తరలించినట్టు తెలిపారు. తామంతా సురక్షితంగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు.

**ప్రమాదాలతో చెలగాటమాడుతున్నానని తెలుసు: ట్రంప్**

తన అధ్యక్షపదవి ప్రమాదాలతో కూడుకున్నదన్న విషయం స్పష్టంగా తెలుసని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను భయపడుతూ బతికే రకంకాదని వెల్లడించారు. మార్కో రూబియో, పీట్ హెగ్సెత్‌లు తనకు ఈ పదవిలో ఉన్న ముప్పులగురించి ముందే చెప్పారన్నారు. శ్వేతసౌధం కరస్పాండెంట్ల కోసం వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన డిన్నర్‌లో ఓ దుండగుడు కాల్పులకు పాల్పడిన అనంతరం ట్రంప్ మాట్లాడారు. ఈ ఘటనలో ఓ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ గాయపడ్డారని చెప్పారు. వాస్తవానికి కాల్పుల ఘటన అనంతరం తాను హోటల్లోనే ఉండి డిన్నర్‌ను కొనసాగిస్తానని ట్రంప్ పట్టుబట్టారు. అందుకు తాను భీకరంగా పోరాడినట్లు అభివర్ణించారు. కానీ, సీక్రెట్ సర్వీస్ బృందాలు ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్లిపోవాలని ఆయనకు నచ్చజెప్పాయి.

**బాల్‌రూం భద్రత ఆవశ్యకతను తెలియచేస్తుంది..**

కాల్పులపై ట్రంప్ శ్వేతసౌధంలో మాట్లాడారు. దుండగుడు అనేక ఆయుధాలతో సెక్యూరిటీ చెప్పాయింట్స్‌పైకి దూసుకొచ్చినట్టు తెలిపారు. ఈ కాల్పులు ఘటన వైట్‌హౌస్ బాల్‌రూం ఆవశ్యకతను తెలియజేస్తోందన్నారు. తమకు మునుపెన్నడూ లేనటువంటి అసాధారణ భద్రత కావాల్సిన అవసరం ఉందన్నారు. తనపై దాడి ఇది తొలిసారి మాత్రమే కాదన్నారు. మరో 30 రోజుల్లో ఈ డిన్నర్ షీట్‌ను రీషెడ్యూల్ చేయనున్నట్టు పేర్కొన్నారు.

## ట్రంప్ టీంలోని అధికారులే టార్గెట్

*అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాల్గొన్న కార్యక్రమంలో ఓ దుండగుడు కాల్పులు జరపడం తీవ్ర ఆందోళనకు గురిచేసిన విషయం తెలిసిందే. అయితే, బాల్‌రూంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన ఆ దుండగుడు.. ట్రంప్ యంత్రాంగంలోని అధికారులను లక్ష్యంగా చేసుకున్నట్టు తెలుస్తోందని తాత్కాలిక అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచే వెల్లడించారు. నిందితుడు కాలిఫోర్నియా నుంచి రైలులో తొలుత షికాగోకు, అక్కడినుంచి వాషింగ్టన్‌కు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం శనివారం రాత్రి వైట్హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ డిన్నర్ కార్యక్రమం జరిగే హిల్టన్ హోటల్లో బస చేసినట్లు నిర్ధరించారు. కార్యక్రమం మొదలైన కొద్దిసేపటికే దుండగుడు కాల్పులు జరపడంతో ఆ ప్రాంగణంలో ఉన్న వారంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అధ్యక్షుడు ట్రంప్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అతడిని లాస్‌ఏంజెలెస్ శివారులో ఉన్న టోరెన్స్‌కు చెందిన కోలో టామోస్ అలెన్ (31)గా గుర్తించారు.*



**ఇరాన్ యుద్ధంతో దాడికి సంబంధం ఉందనుకోను: ట్రంప్**

తాను పాల్గొన్న కార్యక్రమంలో కాల్పులకు.. ఇరాన్ యుద్ధంతో సంబంధం ఉందని తాను భావించడంలేదని.. కానీ, ఏదీ చెప్పడానికి వీల్లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఓ విలేకరి ఆయన్ను అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని వెల్లడించారు. తాను ఇరాన్ యుద్ధంలో విజయం సాధించకుండా ఏదీ భయపెట్టలేదని స్పష్టం చేశారు.



**అసలేం జరిగింది..**

డిన్నర్ వద్ద సీక్రెట్ సర్వీసెస్ బృందం ఏర్పాటు చేసిన సెక్యూరిటీ చెకింగ్ పాయింట్ వద్ద ఓ దుండగుడు షాట్ గన్, పలు కత్తులతో ప్రవేశించేందుకు యత్నించాడు. ఈ సమయంలో కాల్పులు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనలో దుండగుడిని బలగాలు అదుపులోకి తీసుకొన్నాయి. ఓ సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ గాయపడినట్టు వాషింగ్టన్ డీసీ పోలీస్ కమిషనర్ జెఫ్రే డబ్ల్యూ కారోల్ వెల్లడించారు. నిందితుడిని 31 ఏళ్ల కోలో టామోస్ అలెన్ అనే టీచర్‌గా గుర్తించారు. అతడు కాలిఫోర్నియాలోని టోరెన్స్ ప్రాంతానికి చెందినవాడు. ఇప్పటికే లాఎన్ఫోర్స్మెంట్ ఏజెంట్స్ అతడి అపార్ట్మెంట్‌ను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. నిందితుడు వాషింగ్టన్ హిల్టన్ హోటల్లో గెస్ట్ అని పోలీస్ కమిషనర్ జెఫ్రీ డబ్ల్యూ కారోల్ వెల్లడించారు.

**హోటల్లోనే ఆయుధాన్ని సిద్ధం చేశాడు: ప్రత్యక్ష సాక్షి**

శ్వేతసౌధం మీడియా కరస్పాండెంట్ల డిన్నర్‌లో కాల్పులు జరిపేందుకు హిల్టన్ హోటల్లోనే నిందితుడు ఆయుధాన్ని సిద్ధం చేశాడు. ప్రత్యక్ష సాక్షిని ఉటంకిస్తూ అమెరికా మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రత్యక్ష సాక్షి హెలెన్ మబుస్ అనే వాలంటీర్ మాట్లాడుతూ.. బార్ కార్డ్స్ ఉంచే గది సమీపంలో భద్రత పెద్దగా లేదని పేర్కొంది. నిందితుడు కోలో టామోస్ అలెన్ అదే గదిలో ఉన్నట్టు వెల్లడించింది. అలెన్ ఓ బ్యాగ్‌ను తీసి పొడవైన గన్‌ను బయటకు లాగినట్టు మబుస్ వెల్లడించింది. తర్వాత అతడు హఠాత్తుగా డిన్నర్ జరుగుతున్న బాల్రూమ్‌వైపు గన్ను తీసుకొని పరిగెత్తాడని వెల్లడించింది. ఈ క్రమంలో అన్ని దిశల్లో ఇష్టం వచ్చినట్లు కాల్పులు జరిపాడని పేర్కొంది. సుమారు 10 రౌండ్ల వరకు కాల్చినట్లు తెలిపింది. ఈ క్రమంలో సీక్రెట్ సర్వీస్ ఇతర భద్రతా దళాలు అతడిని పట్టుకొనేందుకు పరుగులు పెట్టారు. తాను పూర్తిగా వ్యతిరేక దిశలో పారిపోయినట్టు హెలెన్ మబుస్ వెల్లడించారు. తాను ట్రంప్ కార్యవర్గంలోని నిందితులను లక్ష్యంగా చేసుకొన్నట్టు నిందితుడు అలెన్ అధికారుల వద్ద ఇప్పటికే అంగీకరించినట్లు అమెరికా మీడియా వెల్లడించింది.

**ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు: ప్రధాని మోదీ**

ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వాషింగ్టన్ హిల్టన్ హోటల్లో శ్వేతసౌధ కరస్పాండెంట్ల డిన్నర్ కాల్పులపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆ దేశ తొలి మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దాడినుంచి సురక్షితంగా బయటపడటం తనకు ఉపశమనం కల్పించిందన్నారు. వారు మరింత సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు పలు ప్రపంచ నేతలు కూడా దాడిపై తమ స్పందన తెలియజేశారు.

**ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావులేవు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ**

హింస దేనికీ మార్గం కాదు. అధ్యక్షుడు ట్రంప్, ఆయన సతీమణి మెలానియా సురక్షితంగా ఉండటంతో సంతోషకరం- మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్బామ్

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మెలానియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. శాంతి విలువలను సమర్థించే ప్రజలకు.. హింస ఎప్పటికీ మార్గం కాదు- వెనెజువెలా అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్

ఈ దాడి నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. ట్రంప్ సహా అందరూ సురక్షితంగా ఉన్నట్లు తెలుసుకొని ఊపిరిపీల్చుకొన్నాం. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. -తైవాన్ అధ్యక్షుడు చింగ్ టె



## ‘నిజంగానే కరోలిన్ మాటలు పేలాయి’

*వాషింగ్టన్‌లోని హిల్టన్ హోటల్లో నిర్వహించిన వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ డిన్నర్ కార్యక్రమంలో కాల్పులు కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు కొన్ని గంటలముందు ఓ మీడియా సంస్థతో వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మాట్లాడుతూ చేసిన సరదా వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. అధ్యక్షుడు ట్రంప్ చేసే ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ.. ఈ రాత్రి కొన్ని తూటాలు పేలనున్నాయంటూ వ్యాఖ్యానించారు. చివరకు నిజంగానే అక్కడ కాల్పులు జరగడంతో ఆమె వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. “ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రానున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనదైన శైలిలో ప్రసంగిస్తారు. చాలా ఫన్నీగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. సమావేశ మందిరంలో మాటల తూటాలు పేలుతాయి. చూస్తూనే ఉండండి. నేనూ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా” అని కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. పదునైన రాజకీయ పదజాలంతో ట్రంప్ ప్రసంగం ఉంటుందనే ఉద్దేశంతో ఆమె ఇలా సరదాగా చెప్పారు. కానీ, కొన్ని గంటల్లోనే ఆ ప్రాంగణంలోకి ప్రవేశించిన ఓ సాయుధ దుండగుడు కాల్పులు జరిపి హంగామా సృష్టించడం గమనార్హం.*

# ఫిట్‌గా ఉన్నప్పటికీ బరిలో దిగను!

### ధోని సంచలన నిర్ణయం

ఐపీఎల్ 2026లో భాగంగా మరికొద్దిసేపట్లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. అయితే సీఎస్కే ఐకాన్ స్టార్ ఎంఎస్ ధోని తిరిగి బరిలోకి ఎప్పుడు దిగుతాడా? అని అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ధోని రీఎంట్రీపై ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. పూర్తి ఫిట్‌నెస్ సాధించినప్పటికీ.. జట్టులోకి చేరడానికి ధోని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పుడున్న జట్టు కాంబినేషన్‌లో మార్పులు చేయకూడదనే ఉద్దేశంతోనే మిస్టర్ కూల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యువ ప్లేయర్లకు అవకాశాలు ఇవ్వడానికి తన రీఎంట్రీని స్వయంగా వాయిదా వేసుకున్నట్లు నివేదికలు వెల్లడించాయి. మోకాలి గాయంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ధోని ఒక్క మ్యాచ్ కూడా ఆడని సంగతి తెలిసిందే. మరోవైపు ధోని రీఎంట్రీపై సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సే స్పందించాడు. 'ధోని తిరిగి వస్తే 'ఇంపాక్ట్ ప్లేయర్'గా బరిలోకి దిగే అవకాశాలు లేవు. సాధారణంగా వికెట్ కీపర్‌గానే ఆడతాడు. బ్యాటింగ్ పరంగా ధోని మంచి టచ్‌లో ఉన్నాడు. కానీ ఇన్నింగ్స్ చివర్లో వేగంగా పరుగులు తీయడానికి కావాల్సిన శారీరక స్థితిపై కాస్త ఆందోళనగా ఉంది. అన్నింటికీ సిద్ధంగా ఉన్నప్పుడే అతడు బరిలోకి దిగుతాడు' అని హస్సే వెల్లడించాడు.

### కెప్టెన్సీపై సందిగ్ధత..

ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ అనంతరం సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ జట్టును వీడిన సంగతి తెలిసిందే. మరోవైపు ధోని కూడా ఆడేందుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చెన్నైకి కెప్టెన్‌గా ఎవరుంటారనే అంశం చర్చనీయాం శమైంది. వీరిద్దరూ గుజరాత్‌తో మ్యాచ్‌కు అందుబాటులో లేకపోతే సంజు శాంసన్ జట్టు పగ్గాలు అందుకునే అవకాశం ఉంది. గతంలో రాజస్థాన్ రాయల్స్‌ను నడిపించిన అనుభవం సంజుకి ఉన్న సంగతి తెలిసిందే. బ్యాటర్‌గానూ శాంసన్ అదరగొడుతున్నాడు. ఈ సీజన్‌లో రెండు సెంచరీలు నమోదు చేసి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇదిలా ఉండగా, ఆడిన ఏడు మ్యాచుల్లో 3 గెలిచిన సీఎస్కే.. పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది.



# కెప్టెన్సీ గురించి ఆలోచించను

### ఇషాన్ కిషన్



సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్సీ మార్పు గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ ప్యాట్ కమిన్స్ గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చాడు. దీంతో ఇప్పటివరకు హైదరాబాద్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన ఇషాన్ కిషన్ ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. కమిన్స్ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ బ్యాట్‌తో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం తన కెప్టెన్సీ గురించి, ప్యాట్ కమిన్స్ తిరిగి రావడం గురించి ఇషాన్ కిషన్ స్పందించాడు. 'ఏడు మ్యాచ్‌ల్లో జట్టుకు నాయకత్వం వహించడం చాలా సరదాగా అనిపించింది. కమిన్స్ జట్టులోకి రావడం మాకు అదనపు బలం. అతడు అద్భుతమైన కెప్టెన్. అతడు జట్టులోకి వస్తున్నప్పుడు నేను చాలా సంతోషించాను. నేను కెప్టెన్సీ కంటే నా బ్యాటింగ్, వికెట్ కీపింగ్ గురించే ఎక్కువగా ఆలోచిస్తాను- అని ఇషాన్ స్పష్టం చేశాడు. జట్టు కోసం తన పాత్ర మారదని, కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా తాను అదే విధంగా ఆడతానని ఇషాన్ కిషన్ చెప్పాడు. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 31 బంతుల్లో 74 పరుగులు చేసి జట్టుకు కీలక విజయం అందించాడు. అయితే ఇది తన బెస్ట్ ఇన్నింగ్స్ కాదని, తాను ఇంకా కెరీర్ ఉత్తమ ఇన్నింగ్స్ ఆడలేదని ఇషాన్ చెప్పాడు.

# కోహ్లీ తర్వాత ఆ ట్యాగ్ అయ్యర్‌కే దక్కాలి



ఐపీఎల్ 2026లో అద్భుత ఫామ్‌లో ఉన్న పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై మాజీ భారత ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసలు కురిపించాడు. విరాట్ కోహ్లీ తర్వాత ఛేజ్ మాస్టర్ బిరుదుకు అర్హుడు అయ్యర్ మాత్రమేనని ఇర్ఫాన్ అభిప్రాయపడ్డాడు. శనివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ ఆడిన ఇన్నింగ్స్ అద్భుతం అని కొనియాడాడు. శనివారం జరిగిన మ్యాచ్‌లో అత్యంత ఒత్తిడి సమయంలో బరిలోకి దిగిన అయ్యర్ 36 బంతుల్లో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్లతో 71 పరుగులు చేసి పంజాబ్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలోనే రికార్డు ఛేజింగ్‌ను పూర్తి చేసింది. తీవ్రమైన ఒత్తిడిలో కూడా అయ్యర్ ప్రశాంతంగా ఆడి మ్యాచ్‌ను ముగించడంపై క్రికెట్ నిపుణులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసలు కురిపించాడు. 'విరాట్ కోహ్లీ తర్వాత ఎవరికైనా 'ఛేజ్ మాస్టర్' ట్యాగ్ ఇవ్వాలంటే, అది శ్రేయస్ అయ్యర్‌కే సరిపోతుంది. ఒత్తిడిలో కూడా అతను ప్రశాంతంగా ఆడి జట్టును గెలిపిస్తాడు' అని పఠాన్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ఇటీవలి కాలంలో ఐపీఎల్‌లో అయినా, భారత జట్టు తరపున ఆడినా శ్రేయస్ ఛేజింగ్‌లో కీలకంగా మారుతున్నాడు. కీలక సమయాల్లో బాధ్యత తీసుకుని జట్టును గెలిపించడం అయ్యర్ ప్రత్యేకతగా మారింది.

# సూర్యవంశీ నా ఫేవరెట్ ప్లేయర్: ప్యాట్ కమిన్స్

ఐపీఎల్ 2026లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ చెలరేగి ఆడుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబా ద్‌పై ఈ కుర్రాడు కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. 15 ఏళ్ల వయసులో అరుదైన రికార్డులను బద్దలు కొడుతున్న వైభవ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఎస్ఆర్‌హెచ్‌పై వైభవ్ సెంచరీ బాదినా రాజస్థాన్ రాయల్స్ 5 వికెట్ల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. అయితే మ్యాచ్ అనంతరం హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. వైభవ్ నాక్‌పై స్పందించాడు. అతడి ఆట తీరుకు ఫిదా అయ్యాయని తెలిపాడు. హై స్కోరింగ్ మ్యాచ్‌లో గెలవడం ఆనందంగా ఉంది. గాయం తర్వాత నేను ఆడిన తొలి మ్యాచ్ ఇది. ఎలా అవుతుందో? అన్న చిన్న సందేహం ఉండిపోయింది. కానీ మా కుర్రాళ్లు అద్భుతంగా ఆడారు. అయితే మ్యాచ్ ఓడినప్పటికీ వైభవ్ సూర్యవంశీని కచ్చితంగా మెచ్చుకోవాల్సిందే. ఇప్పుడు అతడే నా ఫేవరేట్ ప్లేయర్. వైభవ్ బంతిని చాలా బలంగా బాదేస్తున్నాడు. అతడు ఆడుతుంటే చాలా చూడముచ్చటేస్తుంది. బౌలర్ ఏ మాత్రం చిన్న పొరపాటు చేసినా.. వైభవ్ దాన్ని స్టాండ్స్‌లోకి పంపించేస్తున్నాడు. అతడి ఆట తీరు చాలా ఇంప్రెసివ్‌గా ఉంది' అని కమిన్స్.. వైభవ్‌ను ప్రశంసించాడు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 228 పరుగులు చేసింది. ఎస్ఆర్‌హెచ్‌కు 229 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. వైభవ్ సూర్యవంశీ(103) సెంచరీ, ధ్రువ్ జురెల్(51) హాఫ్ సెంచరీతో చెలరేగారు. అయితే ఛేదనలో హైదరాబాద్ అద్భుతం చేసింది. అభిషేక్ శర్మ(57), ఇషాన్ కిషన్(74) హాఫ్ సెంచరీలు చేసి జట్టును గెలిపించారు. దీంతో హైదరాబాద్ జట్టు వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసింది.



# రుతురాజ్ హాఫ్ సెంచరీ



### గుజరాత్ ముందు స్వల్ప లక్ష్యం

ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది. గుజరాత్‌కు 159 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని నిర్దేశించింది. సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(74) హాఫ్ సెంచరీ చేశాడు. అతడు మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. గుజరాత్ బౌలర్లు పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా కట్టడి చేశారు. రుతురాజ్ గైక్వాడ్(74; 60 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేసి అజేయంగా నిలిచాడు. సంజు శాంసన్(11), ఉర్విల్ పటేల్(4), సర్ఫరాజ్ ఖాన్(0), డేవాల్డ్ బ్రెవిస్(2), శివం దూబె(22), కార్తిక్ శర్మ(15), జెమీ ఓవర్టన్(18) వెనువెంటనే ఔటయ్యారు. అకీల్ హుసేన్(0) నాటౌట్‌గా ఉన్నాడు. గుజరాత్ బౌలర్లలో రబాడా 3, అర్షద్ ఖాన్ 2, సిరాజ్ 1, మానవ్ సుతార్ 1 వికెట్ పడగొట్టారు.

# అభిషేక్ శర్మ చేతిని లాగిన లేడీ ఫ్యాన్

ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శనలు చేస్తోంది. వరుస నాలుగు విజయాలు సాధించి సూపర్ ఫామ్‌లో ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచుల్లో ఐదు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. శనివా రం రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే ఆ మ్యాచ్ అనంతరం టీమ్ హోటల్ వద్ద ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఎస్ఆర్‌హెచ్ విధ్వంస కర ప్లేయర్ అభిషేక్ శర్మను ఓ లేడీ ఫ్యాన్స్ చేయి పట్టుకుని లాగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైరల్ వీడియో ప్రకారం.. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ అనంతరం హైదరాబాద్ ప్లేయర్లు టీమ్ హోటల్‌కు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అభిషేక్ శర్మను చూసి ఉత్సాహానికి లోనైన ఓ ఫ్యాన్ గర్ల్ సెక్యూరిటీని దాటుకుని అతడి దగ్గరకు చేరింది. ఆ సమయంలో అభిషేక్ చేతిని బలవంతంగా పట్టుకుని లాగింది. ఈ అనూహ్య ఘటనతో అభిషేక్ ఒక్కసారిగా షాకయ్యాడు. కాస్త ఇబ్బందికి గురవుతూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. భద్రతా సిబ్బంది అక్కడే ఉన్నప్పటికీ ఈ ఘటన చోటు చేసుకోవడంతో సెక్యూరిటీ లోపాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.



### అభిషేక్ విధ్వంసం..

ఇక మ్యాచ్‌ల విషయానికొస్తే.. అభిషేక్ శర్మ అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నాడు. రాజస్థాన్‌పై 229 పరుగుల లక్ష్య ఛేదనలో అతడు కేవలం 29 బంతుల్లో 57 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌తో అభిషేక్ మరో మైలురాయిని కూడా అందుకున్నాడు. ఎస్ఆర్‌హెచ్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కేన్ విలియమ్సన్‌ను దాటి మూడో స్థానానికి చేరుకున్నాడు. ఇప్పటివరకు 82 మ్యాచ్‌ల్లో 2,133 పరుగులు చేశాడు.

చైతన్య రథం సినిమా

సోమవారం 27 ఏప్రిల్ 2026 X

# యాక్షన్ మోడ్‌లో నేషనల్ క్రష్..



నేషనల్ క్రష్ రష్మిక –భర్త విజయ్‌తో 'రణబాలి' ప్రాజెక్టు చేస్తూనే.. లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పూర్తిగా భిన్నమైన గిరిజన యువతిగా కనిపించనుంది. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నట్టూ వార్తలు వచ్చాయి. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న చిత్రం యాక్షన్ ప్రధానంగా రూపొందుతోంది. సినిమాలోని పోరాట సన్నివేశాలను అత్యంత సహజంగా, ఉత్కంఠ రేకెత్తించే విధంగా రూపొందించేందుకు చిత్రబృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందుకోసం విదేశాల్లో శిక్షణ పొందిన రష్మిక, యుద్ధ విద్యల్లోనూ నైపుణ్యం సాధించింది. ప్రస్తుతం కేరళలోని అడవుల్లో ఈ చిత్రానికి సంబంధించిన కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ నిపుణుల ఆధ్వర్యంలో సుమారు 15 రోజుల పాటు భారీ షెడ్యూల్ కొనసాగనుంది. ఈ సినిమాలో రష్మిక రఫ్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతుందని సమాచారం. మొత్తంగా చూస్తే, ఇప్పటివరకు గ్లామర్, రొమాంటిక్ పాత్రలతో ఆకట్టుకున్న రష్మిక, 'మైసా' ద్వారా పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో మెప్పించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా షూటింగ్ అప్డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతున్నాయి.



# దారా సింగ్ బయోపిక్‌లో మనుమడు?

*సీనియర్ నటి టబు కుటుంబం నుంచి నట వారసుడిని పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. టబు సోదరి, ఒకప్పటి ప్రముఖ నటి ఫరా నాజ్ కుమారుడు ఫతే రంధవా త్వరలోనే హీరోగా అరంగేట్రం చేయబోతున్నట్టు బాలీవుడ్ వర్గా టాక్. ఇటీవల సోషల్ మీడియాలో టబు, ఫతే కలిసి దిగిన సెల్ఫీలు వైరల్ అవుతున్నాయి. ఫతే రంధవా మరెవరో కాదు... ఒకప్పటి లెజెండరీ, రెజ్లర్ దారా సింగ్ మనవడు కూడా. కొంతకాలంగా నటనలో శిక్షణ తీసుకుంటున్న ఫతే, తాత దారా సింగ్ జీవితకథ ఆధారంగా తెరకెక్కే బయోపిక్‌తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నట్టు టాక్. ఈ ప్రాజెక్ట్ విషయంలో టబు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాదు, ఫతే కెరీర్ కోసం కథలు, దర్శకులను ఎంపిక చేసే పనిలో టబు ఉందట. ఇప్పటికే ఫతే ప్రముఖ నిర్మాణ సంస్థల వద్ద సహాయ దర్శకుడిగా పని చేసి సినీరంగంలోని మెళకువలు నేర్చుకున్నట్లు వినిపిస్తోంది. టబు అనుభవం, పరిచయాలు ఫతే కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి ఫతే రంధవా వెండితెర అరంగేట్రంపై ఆసక్తి పెరుగుతోంది.*



# ది కేరళ స్టోరీ-2

*బాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ విడుదలపై తాజా అప్డేట్ వచ్చింది. ముందు ప్రకటించిన విడుదల తేదీని ముందుకు జరిపి.. మే 1 సినిమాను స్ట్రీమింగ్ చేస్తున్నట్టు జీ–5 ప్రకటించింది. ఈ నిర్ణయం సినిమాను ఓటీటీలో చూడాలని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్‌గా చెప్పొచ్చు. చిత్రంలో అదితి భార్య, ఉల్కా గుప్తా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించారు. సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై విపుల్ షా సినిమాను నిర్మించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన 'ది కేరళ స్టోరీ–2' ఓటీటీ వేదికపై ఎలాంటి స్పందన దక్కించుకుంటుందో చూడాలి. ఈ చిత్రంలో గ్లామర్‌కు కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు కావడంతో నటీనటులు తమ పాత్రలను ఎంతో నిబద్ధతతో పోషించారు. ప్రతి పాత్రలోని భావోద్వేగాలు, సంఘర్షణలను ప్రేక్షకులకు బలంగా చేరేలా వారు నటనను ప్రదర్శించారు. వివాదాలను పక్కన పెడితే, సమాజంలో జరుగుతున్న కొన్ని అంశాలను వెలుగులోకి తీసుకురావాలనే ప్రయత్నం దర్శకుడు కామాఖ్యా నారాయణ్ సింగ్ విజయం సాధించినట్టే..*

# ప్రతి ఒక్కరికీ కనెక్టవుతుంది



"ఒక భాషకి గౌరవమిచ్చి.. సరిగ్గా అనువదిస్తే ఆ చిత్రాన్ని ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారు. ఈ విషయంలో 'వాలా–2' తెలుగు డబ్బింగ్ బాగా కుదిరింది. నేనైతే ఈ సినిమా చూసి కడుపుబ్బా నవ్వుకున్నా అన్నారు కథానాయకుడు నిఖిల్. హషీర్ హెచ్, అలన్ బిన్ సిరాజ్, బిజు కుట్టన్ ప్రధాన పాత్రధారులుగా సావిన్ ఎస్ఏ తెరకెక్కించిన మలయాళ చిత్రాన్ని 'వాలా–2' పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు నిర్మాత సాహు గారపాటి. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. కథానాయకులు సాయి దుర్గాతేజ్, నిఖిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో సాయితేజ్ మాట్లాడుతూ.. "తెలుగువాళ్లది మంచి మనసు. అన్ని సినిమాల్ని చూస్తారు. అందర్నీ స్వాగతిస్తారు. ఇప్పుడీ 'వాలా–2'ని గొప్పగా ఆదరిస్తున్నందుకు ఆనందంగా ఉంది" అన్నారు. "ఈ చిత్రాన్ని గొప్పగా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ సినిమా ప్రతిఒక్కరికీ తమ జీవితాల్లోని ఏదోక దశతో కనెక్ట్ అయ్యేలా ఉంటుంది" అన్నారు నిర్మాత సాహు గారపాటి. హీరో నిఖిల్ మాట్లాడుతూ.. "ఈ చిత్రానికి చాలాచోట్ల హౌస్‌ఫుల్ పడ్డాయని విన్నా. ఆనందంగా అనిపించింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే సినిమా. తెరపై కనిపించిన ప్రతి పాత్రా నన్నెంతో ఆకట్టుకుంది. అప్పట్లో నా 'హ్యాపీడేస్' కూడా మలయాళంలో మంచి ఆదరణని దక్కించుకుంది. అది ఇంజినీరింగ్ బయోపిక్ అయితే.. ఈ 'వాలా–2' బిలియన్ బ్రోస్ బయోపిక్" అన్నారు. కార్యక్రమంలో సావిన్, మరియా, అలెన్, హషీర్, కనిష్క తదితరులు పాల్గొన్నారు.

# టాక్సిక్‌తో క్లాష్‌లో సత్యదేవ్

టాలీవుడ్‌లోని విలక్షణ నటుల్లో సూపర్ టాలెంటెడ్ నటుడు సత్యదేవ్ ఒకరు. సత్యదేవ్ ఇప్పుడు హీరోగా నటిస్తున్న ఇంట్రెస్టింగ్ పీరియాడిక్ ప్రయోగాత్మక చిత్రమే "రావు బహదూర్". దర్శకుడు వెంకటేష్ మహాతో చేస్తున్న సినిమాపై మంచి బజ్ ఉంది. అయితే పలు కారణాలు చేత ఆలస్యమవుతూ వచ్చిన సినిమా ఎట్టకేలకి రిలీజ్ డేట్‌ని ఫిక్స్ చేసుకుంది. ఈ చిత్రాన్ని మేకర్స్ జూన్ 5న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. అయితే సరిగ్గా దీనికి ముందే భారీ చిత్రం "టాక్సిక్" జూన్ 4 డేట్‌తో సిద్ధంగా ఉంది. మరి ఇలాంటి సినిమా ఉన్నప్పటికీ దీనిని అనౌన్స్ చేయడం మేకర్స్ తమ సినిమాపట్ల ఎంత నమ్మకంగా ఉన్నారో అనేది అర్థం చేసుకోవచ్చు. కేరాఫ్ కంచరపాలెం, సత్యదేవ్‌తోనే ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య సినిమాలతో సత్తా చాటిన దర్శకుడుతో మరో సినిమా కావడంతో.. దీనిపైనా మంచి అంచనాలు ఉన్నాయి. సో ఈ ఇంట్రెస్టింగ్ క్లాష్‌లో ఏమవుతుందో చూడాలి.




# 'నటించదేమో అనుకున్నా'



'పోర్ తొళిల్'తో ప్రేక్షకులను థ్రిల్ చేసిన దర్శకుడు విఘ్నేశ్ రాజా. ధనుష్ హీరోగా ఆయన తెరకెక్కించిన సినిమా 'కర'. ఈనెల 30న తెలుగులోనూ విడుదల కానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో హీరోయిన్ ఎంపిక గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "కర'లో ఫీమేల్ లీడ్‌గా తొలుత చైత్ర జె ఆచార్‌ను ఎంపిక చేశాం. లుక్ టెస్ట్ కూడా నిర్వహించాం. కానీ, శశికుమార్ 'మై లార్డ్' చిత్రంలోనూ అలాంటి లుక్‌నే నటించానని చైత్ర చెప్పారు. 'కర' కన్నా ముందే ఆ మూవీ రిలీజ్ ప్లాన్ చేశారు. రెండు సినిమాల్లోని హీరోయిన్ గెటప్పు సేమ్ అనుకుంటారన్న ఉద్దేశంతో.. తర్వాత మమితా బైజును సంప్రదించా. 'ఆమె ఇప్పటి వరకూ అన్నీ హుషారైన రోల్స్ ప్లే చేసింది. మన సినిమాలోని పాత్ర అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నటించదేమో' అని కథ చెప్పిన తర్వాత అనుకున్నా. కానీ, ఆమె నటిస్తానని చెప్పడంతో సర్ప్రైజ్ అయ్యా" అని దర్శకుడు పేర్కొన్నారు. 'సప్త సాగరాలు దాటి: సైడ్ బి', '3 బీహెచ్‌కె'లాంటి సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన నటి చైత్ర. 'ప్రేమలు', 'డ్యూడ్' చిత్రాలతో మెప్పించిన హీరోయిన్ మమిత.

# లెజెండరీ బయోపిక్‌కి బిగ్ ఛేంజ్?



ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌లో యువతకి బాగా నచ్చిన అతి కొద్దిమంది టాలెంటెడ్ హీరోయిన్లలో సాయిపల్లవి సహా ఇంకా కొందరు బ్యూటీలు లేకపోలేదు. అయితే సాయిపల్లవి ఇపుడు పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌లు తన చేతిలో పెట్టుకుంది. ఇలా ఆమె చేస్తున్న సినిమాల్లో లెజెండరీ గాయకురాలు ఎంఎస్ సుబ్బులక్ష్మి జీవిత చరిత్ర సినిమా కూడా ఒకటి. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి చేయనున్న సినిమాలో ఆమె ఎంఎస్ సుబ్బులక్ష్మిగా నటిస్తుందని మొదట అందరికీ తెలిసిందే. కానీ ఇప్పుడు లేటెస్ట్ ట్విస్ట్‌గా సాయిపల్లవిని బ్యూటీ రుక్మిణి వసంత్ రీప్లేస్ చేసినట్టుగా తెలుస్తుంది. రుక్మిణికి కూడా ఇప్పుడు యువతలో మంచి క్రేజ్ ఉంది. ఎన్టీఆర్‌తో డ్రాగన్ సహా పలు భారీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. కానీ ఈ లెజెండరీ బయోపిక్‌లోకి ఆమె రావడం మరింత విశేషంగా మారిందని చెప్పాలి. మరి ఈ ప్రాజెక్ట్‌పై అఫీషియల్ క్లారిటీ మాత్రం ఇంకా బయటకి రావాల్సి ఉంది.